Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వేంకటాచలయ్య్య, వేదము

విధిలేకవైద్యుఁడు

చెన్నపురి, 1927

Record no. 194

Vēṅkaṭācalayya, Vēdamu

Vidhilēkavaidyum̐ḍu

Cennapuri, 1927

Record no. 194

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటాచలయ్య, వేదము.

విధిలేకవైద్యుఁడు / వేదము వేంకటాచలయ్య వ్రాసినది.- 2. ముద్రణము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1927.

vi, (1), 9-74, 2 p. ;18 cm.

Record no. 194

Vēṅkaṭācalayya, Vēdamu.

Vidhilēkavaidyum̐ḍu / Vēdamu Vēṅkaṭācalayya vrāsinadi.- 2. mudraṇamu.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1927.

vi, (1), 9-74, 2 p. ;18 cm.

Record no. 194

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం

పుస్తకము పేరు విధిలేక వైద్యుడు

గ్రంథకర్త వేదము వేంకటరాయ శాస్త్రులు

పుస్తకము సంఖ్య 2619 వర్గసంఖ్య ....

NBIL-47600

6221

తె.నా.21
వేం.శా-వి
2619

2619

2619

2619

2619

2619

2619

సారస్వత నికేతనము, వేటపాలెం.

గ్రంథసంఖ్య. 2619

ఈ గ్రంథమును యిందు క్రింద కడపటిదిగా యుండు తేదీలోపల

వాపసు యివ్వవలెను.

1 9 1939	29.9.50
[illegible] 28 1940	10.10.50
[illegible] 1941	22.2.51
[illegible]	[illegible].53
[illegible].42	6.12.53
[illegible].1.43	3-11-54
1.3.43	22.11.67
30.7.43	31.5.70
20.6.44	
4.9.44	
28.11.44	
6.2.45	
6.6.46	
14.8.46	
4.12.47	
22.3.48	
31.8.48	

శ్రీ

విధిలేక వైద్యుఁడు

2619

మాలియర్ అను ఫ్రెంచ్ కవీశ్వరుఁడు వ్రాసిన
నాటకమును అనుసరించి

వేదము వేంకటాచలయ్య

వ్రాసినది.

Saraswata Niketanam. Acc. No. Vetapalem.

(ద్వితీయ ముద్రణము.)

చెన్నపురి.
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ
ప్రకటితము.
1927

All Rights Reserved.

PRINTED AT
THE SRI RAMA PRESS,
15, Broadway, Madras.– 1927.

To
J. A. Yates, Esq., M.A.
This Book
is
by permission
Dedicated.

INTRODUCTION.

COMEDY in Indian literature deals largely with incidents connected with sexual questions, and the introduction of the purer comedy of Moliere by means of this Telugu adaptation of his *Le Medicin Malgre Lui* (Physician in Spite of Himself) is a distinct gain to the Telugu-reading population of Southern India. But *Vidhileka Vaidyudu* appeals to me more as the second serious attempt to record the actual living speech of the Telugu people and thus to carry on the movement started by Mr. G. V. APPA ROW of Vizianagram, the talented author of "Kanyasulkamu." The restriction of the so-called literary Telugu to the tradition of a thousand years ago has made it impossible for a scientific study of the language to be undertaken, and hence authors like Mr. G. V. APPA ROW and Mr. V. VENKATACHALA AIYAH are doing an immense service to the Telugu language. Moreover the living Telugu speech, as recorded in these books, reveals the fact that folk-language enshrines phrases full of real poetry, and these, I am sure, will react on the hide-bound poetic tradition of the South Indian languages and revitalize South Indian poetry. I therefore commend this book to my Telugu-reading countrymen.

P. T. SRINIVASA AIYANGAR.

VIZAGAPATAM.
20th August, 1911.

PREFACE.

THE history of the stage all over the world has stamped it with a pronounced tendency to the representation of religious and mythological stories. In India the tendency has acquired all the elements of character. If, on the one hand, it has kept alive the popularity of the stage, on the other hand it has dwarfed the development of the drama. It is only in recent times that it has come to be slowly realised that the drama deals with life and that life is not to be found—at least exclusively—in mythology and romance. It was something of a discovery that life was to be seen in our very streets and market-places.

To draw out the drama from its favourite haunts in royal palaces and ancient times would thus be seen to be even a process of education. The adaptation in Telugu of Moliere's "Physician in Spite of Himself," presented in the following pages, was attempted by me as an experiment on the suggestion and encouragement of my friend Mr. V. V. Srinivasa Aiyangar who has never missed being helpful with new ideas.

I have latterly been much pained to observe a deplorable liberty taken by present-day playwrights with Geography and History under the plea of romance. But I never knew that it was supposed

that geographical absurdities and historical blunders were necessary even for romantic dramas.

I have in this adaptation made an earnest endeavour to present characters in somewhat true colouring, local and linguistic. I only trust that, even if my endeavour should have fallen far short of success, my aim will be appreciated and will serve to stimulate similar endeavour. I also hope that the new form of the comic spirit embodied in the piece will, as not being familiar to Telugu literature, be accorded a sympathetic welcome by all lovers of that language.

V. V.

VEDA MANDIRAM,
15th October, 1911.

నాటకపాత్రములు

గంగన్న.	కట్టెలమ్మి జీవించువాఁడు.
అచ్చన్న. వెంకడు.	గురప్పనాయుని నౌకరులు.
రామోజి.	గంగన్న పొరుగింటివాఁడు.
గురప్పనాయఁడు.	ఒక ద్రవ్యవంతుఁడు (లక్షమ్మతండ్రి).
లింగమనాయఁడు.	లక్షమ్మను పెండ్లాడ నెంచినవాఁడు.
తిమ్మారెడ్డి. పెద్దబ్బి.	గ్రామస్థులు.
లక్షమ్మ.	గురప్పనాయుని కూతురు; లింగమనాయుని పెండ్లాడఁ గోరినది.
మల్లక్క	గంగన్న భార్య.
జానకి.	గురప్పనాయుని యింటి దాది.

స్థలము. నెల్లూరుజిల్లాలోని ఇందుకూరుపేటయును, పొరుగున నుండు గ్రామమును.

శ్రీరస్తు.

విధిలేక వైద్యుఁడు.

మొదటియంకము - మొదటిరంగము.

[ఒకగుడిసెముందు గంగన్నయును, మల్లక్కయును తగవులాడుచు ప్రవేశింతురు.]

గంగన్న—ఇదిగో, నే శెప్తాయిను. అదేదీ సరిపడదు. కద్దన్నా లేదన్నా నే ననాల్సిందే. నేను యింటికి పెద్దను.

మల్లక్క—మరి నే శెప్తా యిను. నా మణుచట్లా నూ నడుచుకోను చుండాలె. నీపోకలట్టల్లా యిడిశిపెట్టడాన్కి నిన్ను నే పెళ్లాళ్లైదు.

గంగ.—అబ్బా! బార్యవుండేది మారిగుండాది–'ఆలు కాదది తేలు' అని యేమన్న శెప్పింది బలేనిజం, బలేనిజం.

మల్ల.—ఆ! యీాని తెలియి సూడు. ఈని తెలియికి యేమన్న తెలియిసాటు. బలే తెలియి, బలే తెలియి.

గంగ.—ఔను. బలే తెలియే. కాకేం. నాహాలె మోపులు కట్టేవోణ్ణి ఓణ్ణి తేసూతాం. ఆరేల్లు వొయిద్దెం అయ్యావోరివొద్ద సంచి మోస్తా సదివినోణ్ణి శిన్నప్పుడు. మొదటి పాటమంతా గుడ్డిపాటంగా వొప్పగిస్తుండి నోణ్ణి.

మల్ల.—ఆ! నీ తెలియి మండిన ట్టుండాది.

గంగ.—నీనెత్తి గొరిగిన ట్టుండ్లా!

మల్ల.—ఆ! నే నొప్పుకొంటినే ఈ పెళ్లికి. ఈ పెళ్లి పెడాకులు గాను.

గంగ.—ఆ! ఔ! నాకు కూర్శినాడే నిన్ను ఆ బెమ్మదేముడు. వాణ్ణెత్తిన పిడుగుపడ.

మల్ల.—ఆ! ఆ! ఔ! ఔ! అందుకు నూ మొత్తుకోవాల్శిందే. నావొంటి బాగ్గెశాల్ని నీకు పెళ్లాంగా శేశినందుకు అల్లద్గో ఆ రంగనాయకులుకు మొక్కుతుండు. నావొంటి యిల్లాలు నీకు కలగాల్నె.

గంగ.—ఆ! ఆ! నాకు బలే శానా గౌరం, పరువు తెచ్చిపెట్టి నావు. నిజమే. ఆ పెళ్లి ముగర్త ముండాదే, దాన్ని పొగ డాల్శిందే. దేవుడా, దేవుడా.—ఇల్లిదిగో నా నో టుక్క వగా శెప్పించబోకు. నాగ్గెనా కోప మొచ్చిందా, మఱీ యక్కువ—

మల్ల.—ఏమి శెప్పగలవోయ్?

గంగ.—సాలు! సాలు! ఇంతటితో సాలింతాం. ఈపాట్కి నాకు తెల్శినంతే సాలు. నావంటివోడు నీకు శిక్కినాడే అందుకు నూ బాగ్గెశాలి అనుకో.

మల్ల.—నే బాగ్గెశాలిని! ఎట్టాటివాడు శిక్కినబ్బో నా బాగ్గా నికి. కంచంత కాపరం గడ్డలు శేశి, నాసొత్తంతా మెక్కి తిని, తప్పతాగి శేతికి బొచ్చెనీయ నెంచిన తాగుపోతా.?

గంగ.—అల్లద్గో! అద్గో! కల్లలాడేవ్, నే తాగేది అందుల్లో కొంచెమె.

మల్ల.—ఇంటిలోటివోటినంతా ఓటోటిగా అమ్మతా—

గంగ.—అది సొంతవర్తులో జీవన మాయెను.

మల్ల.—నే కప్పుకొనే దుప్పటికూడా యెత్తుకెళ్లి—

గంగ.—పెందలాడే నిద్ర లేవగలవు.

మల్ల.—కడకు యింతా యింటిలోను నాకొక్క పుల్లకూడా లేక శేశి—

గంగ.—శేతులు కాళ్ల కడ్డం లేక తిరుగుతుం డొచ్చును.

మల్ల.—పొద్దస్తమానాలు జూదం, తందనపదాలు తప్ప మఱేం పసి లేక—

గంగ.—ఇక్కడి యింటి యేడ్పుల శింత లేకుండుటకు.

మల్ల.—ఈయింతా కాపరాన్ని నే నేమి శెయ్యాలెనని యెం చుండావు.

గంగ.—నీ యిష్ట మొచ్చినట్లు.

మల్ల.—శేత నలుగురు బిడ్డ లుండారు—

గంగ.—నేలమీద యిడిశిపెట్టు.

మల్ల.—ఎప్పుడు సూశినా, ఆకలాక లంటూ, కూడుకూ డంటూ మొత్తుకుంటూ.

గంగ.—తలా కొంచం పేంపల్లియ్యి. నాకు కావాల్శినంత తినను తాగను ఉంటే అప్పుడు తలా ఓడోడూ ముక్కు మునగ తినాల్శిందే.

మల్ల.—అట్టయితే, యీయాట లిట్టే యెప్పుడూ సాగించా ల్నని తలస్తుండవా? తాగుపోతా!

గంగ.—ఆగు! ఆగు! ఇది గోనేవ్; తిన్నగా! సుతలాయిం చుకో.

మల్ల.—ఈ నీ తలపొగురు తాగుపో తాటలకంతా నవ్వొస్తుండ మంటావా?

గంగ.—ఇద్దో నేయ్! పిల్లోవ్! మనం రేగితే బాగుండదు.

మల్ల.—నిన్ను సక్కని దారికి తే నెరగ ననుకుండావా?

గంగ.—శేయ్! ఇద్దో! నే బలే కోపగాణ్ణని నూ యెరుగుదు. మఱి నా శేతుల్లో బల ముండా దని కూడా.

మల్ల.—సాలు, సాలు, యీ బెదిరింపులు; నవ్వొస్తుండాది.

గంగ.—ఓశి నాకొండా! బంగారు కొండా! నీ కెప్పటిలాగ యీపు నవ్వెత్తుండాదా?

మల్ల.—నీ యీ బెదిరింపులకు నే నేం బయ్యపడేదాన్ని గానని తెలపతా వుండు.

గంగ.—అట్టయితే, నీకు యీశగుద్దులు, మఱింగుద్దులు కావాల్సిందే.

మల్ల.—నీ యీ మాటలకు నే రొవ్వొంతకూడా బయపణ్ణనుకో.

గంగ.—ఓశి నా శిలకా! నా బంగారమా! నా శింగారమా! ఇద్దో శెంపెట్టిస్తా.

మల్ల.—తాగుపోతా!

గంగ.—ఇద్దో గుమ్ము లిస్తా.

మల్ల.—మంచి గూటాంలాగా—

గంగ.—తొక్కి నలిపేస్తా.

మల్ల.—దొంగ ముచ్చా!

గంగ.—నీ తోలూడ్చేస్తా.

మల్ల.—దొంగ! దిక్కుమాలిన గాడిదా! ఆకతాయి! దున్నపోతా! ముచ్చా!

గంగ.—సరిసరి, యిక తిను తిను కడుపార. (కొట్టును.)

మల్ల.—అయ్యయ్యో! అయ్యయ్యో! నీ శేతులు పడిపోను. నిన్నా డ్చుకపోను.

గంగ.—నీ నోరు మూయించుట కిదే దారి. (మఱలకొట్టును.)

[రామోజి ప్రవేశించును.]

రామోజి—ఆహా! హా! హా! అయ్యయ్యో! ఏమిది? ఏమిది? మీరు నాశనమైపోను. ఏమి యీ శిగ్గుమాలినతనం. ఇట్టా కూడా బార్యాను కొట్టొచ్చునా! ఆరేరే! నీ చేతుల్పడిపోను.

మల్ల.—(నడుములపై చేతులుంచుకొని, రామోజీని వెనుకకు పొమ్మని సైగచేయును) ఆయన కొట్టేది నా యిష్టమే.

రామో.—ఆహా! సరే! నేనును మనుసార వొప్పుతాను.

మల్ల.— అది నీకేల?

రామో.—నాది పొరబాటే.

మల్ల.—నీ పనా?

రామో.—నిజమైన మాట.

మల్ల.— తలబిరుసువోడా! మొగుడు పెళ్లాన్ని కొడ్తే అడ్డమొస్తావ్?

రామో.—అందుకై నేను వెసనపడ్తాను.

మల్ల.—ఇందు కేమంటావు?

రామో.—ఏమీ లేదు.

మల్ల.—నీ కీ అదిగప్పెసంగమేల? ఉడుంకేల వుల్లో పార్చెత్తెం.

రా మో.—ఇకమీద లేదు.

మల్ల.—నీపని సూసుకో పో!

రా మో.—ఇంక యేమీ మాట్లాణ్ణు.

మల్ల.—దెబ్బలు తినేది నా యిష్టం.

రా మో.—మంచిది.

మల్ల.—నీకు నొప్పి లేదు.

రా మో.—వాస్తవమైన మాట. [పని.

మల్ల.—నీజోలిమాలిందాంట్లోకి నూ రావటం తెలియితక్కువ

రా మో.—(గంగన్న యొద్దకు వెళ్లును. వాడును మల్లక్కవలెనే వెనుకకు పొమ్మని సైగచేసి పైబడి కొట్టరాగా) అయ్యా! అయ్యా! నామనుసార నిన్ను వేడుకొంటాను. ఇక కానీ; నీ శేతులకొద్దీ, నీకిష్ట మొచ్చినట్టు, నీబార్యాను కొట్టు, బాదు, గుమ్ము, ఇంకా కావాలిస్తే నేనూ తోడొస్తా.

గంగ.—నా కిష్టం లేదు.

రా మో.—ఆఁహాఁ! అట్లానా! సరే. సరే. అయితే సరే.

గంగ.—నా కిష్ట ముంటే కొడ్తా. నాకిష్టం లేకుంటే కొట్ణు.

రా మో.—మంచిది; మంచిది.

గంగ.—అది నా పెళ్లాం; నీ పెళ్లాం గాదు.

రా మో.—నిజమే.

గంగ.—అందులో యిట్టా శెయ్యి, అట్టా శెయ్యి అని అదమాయించేందుకు నూ యెవరు?

రా మో.—ఒప్పుకొంటా.

గంగ.—నాకు నీ తోడొద్దు.

రా మో.—సరే, సరే.

గంగ.—నీ జోలిమాలిన పనుల్లో నూ తలపెట్టటం శిగ్గుమాలినతసం. తెలుసునా? సుమతి శెప్పింది గ్యాపకం శేస్కో. "ఆలు మొగుడును శేరి గుద్దులా టాడంగ వొద్దునొద్దనే వోడు సుద్ద యెదవ" అనే దాన్ని. (భార్యయొద్దకు వచ్చి చేయిపట్టుకొనంబోయి) ఏమేయ్! ఇద్గో! ఇంకసాలు, మనం రాజీ ఐపోదాం, రా ఏదీ నీ శెయ్ తే.

[రామోజి వెళ్లిపోవును.]

మల్ల.—ఉఁ ఉఁ! నన్నిట్టా కొట్టేశి.

గంగ.—అది పోనీలే! నీ శెయ్ తే.

మల్ల.—ఊఁహూఁ! నే నీను.

గంగ.—ఆఁ!

మల్ల.—ఊఁహూఁహూఁ! నే నీను.

గంగ.—ఇద్గో! పిల్లోవ్!

మల్ల.—ఊఁ! హూఁ! హూఁ! హూఁ! హూఁ! నే నీను.

గంగ.—ఇద్గో! ఇట్రా శెప్తా.

మల్ల.— నే రాను, నేరానూ. నే రానే రాను.

గంగ.— రా రా! రా.

మల్ల.—రాను, నే రాను; నే నలుగుతాను.

గంగ.—రా రా, ఇయంతానా; రా రా.

మల్ల.—నా జోలికి రావొద్దు.

గంగ.—ఇద్గో! నీ శెయ్యియ్యంటే.

మల్ల.—నన్ను శానా శానా బాదినావే నువ్వు.

గంగ.—పోనీలే. రా! నన్ను మన్నించు. ఏదీ నీ శెయ్యియ్యి.

మల్ల.—కానీ నిన్ను మన్నిస్తా. (తనలో) మరి ఇందుకు తగిన పని శేస్తా వుండు.

గంగ.—నూ వొట్టి యెర్రి బాగులదానివి. ఇయ్యంతా మణుచులో పెట్టుకోగూడ్దు. ఇట్టాంటి శిన్నాశిన్నా సంగతంతా స్నేహానికి అప్పుడప్పుడూ కావాల్సిందే. ఓరిమి దోరుమర్లుకొన్నావోరికి ఇట్టాటి కర్ర దెబ్బలు అయిదారుంటేనే గాని, మోగం అదసం గాదు. ఇద్గో, యింక నేను అడియికెళ్లిపోతా. ఈపూట నీకు నూరుకర్ర మోపులు తెచ్చిస్తా. నూరేఁ, యింకా యక్కవే.

[ముద్దిడున ట్లభినయించి వెళ్లిపోవును.]

మల్ల.—(గంగన్న పోయిన దారినే కొంతసేపు చూచి) పో! పో! నేను పైకెట్టున్నా, నీ మీద కశి తీర్చుకోక పోనులే. నేను తిన్నా యీ దెబ్బలకు నీకు యేం బదులు శేస్తునా అని సస్తుండాను. ఉఁ, మొగుడిమీద పగతీర్చుకొనేందుకు పెళ్ళాలకు యెప్పుడూ యేదన్నా వో కారణం లేకపోదు. ఉండనే ఉంటది; నేను సక్కగ యెరుగుదు. కానీ, అయ్యంతా ఈ కుక్కముండాకొడుక్కు సాల్దు. తల్చుకొన్నప్పుడల్లా ఒల్లు జలబరించేంత యక్కవగా కశి తీర్చుకోవాలె; లేకుంటే నే తిన్నా యీ దెబ్బలకు నాకు సమాదాన ముండదు.

[మల్లక్క వెళ్లిపోవును.]

రెండవరంగము — ఊరిబయలు.

[లచ్చన్నయును వెంకిగాడును బ్రవేశింతురు.]

లచ్చన్న—ఇదేందిరా పాడు గుండాదీ పని. ఎవడు శిక్కుతాడో లేడోగాని, కుక్కలాగు తిరుగులాడే గతి పట్టింది మనకు. ఎందు కొప్పుకొంటిమో యీ పీడ పనికి.

వెంకన్న—ఏం శెయ్యమంటావ్ మామా? యజమాన్లు శెప్పినట్టల్లా నౌకర్లం మనం యినాల్సిందేగదా. మరి ఆయన కొమార్తె ఒల్లు కుదిర్తే మనకూ సంతోసమేగదా. ఆమా మన యజమానురాలేగదా. రోగమొచ్చి దైవాదీనంగా యీ పెళ్లి నిలిశిపోయిందేగాని, లేకుంటే యీపాటికి ఆమెకు పెళ్లేగినా అయ్యుంటే, మనకంతా యెంతా సంతోషం ఎంతా యినాములు దయశేస్తురు. ఏఁ— మరీ మామా! ఆయిణ్ణి పెళ్లి శేసుకోవాలె అనేవోరిలో ఆ ఆదూరు ఆడెప్పనాయుడు మంచి దానాకర్ణుడు. ఆయనే ఆమెను పెళ్లి శేసుకోగల్లోడు. కాని, మరి, అ దేమూ రదీ, ఆఁ అల్లూరు. అల్లూరోళ్ల శిన్నోడు లింగమ నాయడిమీద అదేమో గాని ఆమెకు మణుసుండాది. అతడు అల్లు డయ్యేది అబ్బకు మణుసు లేదు.

[మల్లక్క ఒకప్రక్క ప్రవేశించును.]

మల్ల.—(తనలో) నా పగ తీర్చుకొనేందుకు యింతకన్నా యిక మరేందారి లేదా?

లచ్చి.—వొయిద్దు లందరు యిది అయ్యేది గాదంటుంటే వార్ని కట్టుకొని యేడవటం యెందుకో?

వెంక.—ఏదన్నా మొదట మన కవుపడని వొస్తువు అట్టే సక్కంగా సూస్తే శిద్దంగా అవుపడతది. అదీ శిక్కదనే సోటనే.

మల్ల.—ఆఁ; ఔ, ఔ. ఏమైనా ఎంత కష్టమైనా సరే; అది సాదించాల్సిందే. ఈతిన్నా బాదులు నాకింకా కడుపులో సంకటం శేస్తుండాది; గాని, మరిస్తే మరుపురాదు. మరీ— (తిరుగబోవుచు ప్రక్కనున్నవారిని చూడక వారిపైని పడి) హాఁ, అయ్యయ్యా! మిమ్మల్ని సూళ్లేదండి. ఏందో మణుసులో యేదన; బుద్ధి శెడిందండి.

వెంక.—లోకంలో కష్టం లేనివా డెవడు? ఒకొక్కనికీ ఒకొక్క యిదం కష్ట ముండనే ఉంటది. అందరి యిళ్లల్లోనూ మట్టి పొయ్యే. ఏఁ—మేమూ మా గ్గావాల్సిన దా న్నొ దాన్ని యెదకతా యేదనపడతా తిరుగుతుండాము!

మల్ల.—ఆదానికి నా తోడేమన్నా గావాల్నాండి?

వెంక.—కావాల్సిందే. మా నాయడిగారికి ఓకొమార్తె ఉండాది. ఆమెకు ఏదో రోగమొచ్చి ఉణ్ణట్టుండి నోరు పడిపోయింది; మూగైంది. ఆమూగరోగం కుదిర్చి ఆమెకు నిమ్మళం కలగశేశేంత నేర్పుగలవోణ్ణి కనిపెట్టేందుకు మా శాయశక్తులా అల్లాడ్తా తిరుగుతుండాం. ఈపాటిక్కె యెందరోవొయిద్దు లొచ్చి వారివాళ్ల నైనంత వొయిద్దెంశేశి నారు. ఏపుట్టలో యే పాముండాదో గాని మంచి మంచి రగిశ్శెమైన ఆచ్చెర్యమైన యిద్దెలు, మఱి గొప్పగొప్ప ఔస

దాలు పెట్టుకొని, యెందరి శాతనో కానిదాన్ని సాదించగల్లోడు నూటికో కోటికో ఎవడో ఓకుండాగల్లోడు. అట్టాంటి మాశిని మేము యెదుకుతుండాం.

మల్ల.—(తనలో) ఆఁహాఁహాఁ. ఆకుక్కకొడుకుపైన నా కశి తిర్చుకొనేందుకు ఆ బగమంతుడు శేశిన యుక్తి యిది. (వారితో) మీకు కావాల్సిన యిసయం యింతకన్నా సక్కంగా శెప్పగల్లామాశి మీకింగోదు శిక్కరు. మరిగా నిండి యీడోదుండాడు సావబొయ్యేరోగాలకు ఆయన కన్నా వొయిద్దెంశేయగల్లా మాశి, యీడాణ్ణోగాదు లోకంలోనే లేడు.

వెంక.—ఆఁ హాఁ! అట్టనా! దయశేశి శెప్పమ్మా ఆయన యాడశిక్కగలడో

మల్ల.—అల్లదిగో! ఆసోట ఉంటా డిప్పుడు; సూడొచ్చు కట్టెల్నరుక్కుంటా యేడుగ్గుంటాడు.

లచ్చి—వొయిద్దులు కట్టెల్నరకటమా!

వెంక.—మూలికలు పెల్లగించుతుండాడు గామాల. ఔనా, [అదేనా.

మల్ల.—కాదు. ఆయ నోమాదిరి యింతమాశీ; ఆ యిదంగా కుశాలుగా ఉంటాడు. ఆయనగుణా లన్ని బలేయింతలు, యిపరీతాలు, నిలకళ్లేనియి. మరండీ నిజెంగా ఆయ నెట్టివాడో మీరు కనుక్కోలేరు. యెప్పుడూ యేసమేసుకొనే తిరుగుతుంటాడు. ఒకప్పుడు ఏఁయీఁ తెలియనివోనిలాగ పైకవుపడ్తాడు. తన యిద్దెల సంతా బగు రగిశ్శెంగా పెట్టుకొంటాడు. ఆదేముడు నాకేల యింత మంచియిద్దెం యిచ్చినాడా అని రోజూ యినుక్కుంటుంటాడు.

వెంక.—ఇట్టాటి గొప్పవోళ్లకంతా ఎప్పుడూ బుద్ధి నిలకళ్లేదు. మరి వారియిద్దెకు తోడు ఒక్కరొవ్వంత యెర్రితనం కిలిశుండేది సగజమే.

మల్ల.—మరండీ యీన యెర్రిమాత్తరం మీబుద్ధికి తట్టేందు కన్నా యక్కువైందండి. ఒక్కొక్కప్పుడూ తన సామర్తెం ఒప్పుకొనేందుకు ఆయన్ని సక్కంగా బాదాల్సిగూడా వుంటుందండీ. ఇయిగో మరియిప్పుడే శెప్తాయినండి! ఆయన్నెంత శెప్పినా తాను వొయిద్దుడు గానని ఒక్కమొయి నంటుంటాడు. ఆయెనక తాను గానన్నాది వొప్పుకొనే దాకా ఓ కర్రెత్తుకోని ముందెనక సూడక దబదబనాల్గు శాదులు బాద్తేనే గాని తాను వొయిద్దుడని వొప్పుకో డండి. మీ రాయన్ను సాదించాల్నంటే యిదే వుపాయం. మాగ్గావాల్సినప్పుడల్లా మే మట్టే శేయటం.

వెంక.—ఇట్టాకూడా ఓయెర్రా ?

మల్ల.—ఔను; అది నిజమే. కాని ఇది వొదిలిందా ఆయన శేశే పనులన్నీ బలే ఆచ్చెర్యం గుంటది.

వెంక.—ఆయన పే రేమంటారు?

మల్ల.—ఆయన పేరు వొయిద్దెం గంగన్న అంటారు. కాని, ఆయన్నకనుక్కోవటం సులబమే. ఒడ్డూపొడుగూమాశి నెరిశి నెరవని గెడ్డం. మరి మోశేటిదాకా ఓ సొక్కాయి, మోకాటిదాకా ఓ లాగుయేస్కోని ఉంటాడు. కుశాలుగా పాడ్తాగూడా ఉంటాడు.

లచ్చ.—అతడేం పసలకు, యెనుములకు వొయిద్దెం శేశే కందనూరువోడుగామాల ?

వెంక.—అయితే ఆయన నూ శెప్పినంత సామర్తెం గల్లోడేనా?

మల్ల.—ఆహా. ఆయన శేశే పను లుండాయే అయి దైవాద్భుతాలు. ఆచ్చెర్యమైతే మరోటి శెప్తా యినండి, ఆర్నెల్లనాడు, ఓ ఆడబాయశాలికి రోగమొస్తే వొయిద్దులందరు అసాద్దెం బతకలేదని శెయ్యిడిశిపెట్టినారండి. మరి రొండు జాముల దాకా ఆమె సచ్చిందనే వారందరు అనుకోని యేడవటం కూడా మొదలుపెట్నారు. ఇక వోళ్లకాటి కెత్తుకొనిపోను శిద్దంకూడా శేస్తుణ్ణారండి. ఆపాట్కి ఓ రోగాని,యీయిన్ని బలమంతంగా ఆడికి యీడ్చుకొచ్చినారు. ఈడ్చుకొస్తే, ఈన ఆమెను కొంచం శేపు అట్టేసూశి, పటకారుతో నోరు తెరిపించి, అదేంటో ఒక మందు ఒక్క సుక్క పోశినాడు. పోశినాడో లేదో, మరి నారంగా! ఆ యాడామె లేశి, కూకోని, ఏమీ రోగం లేనిదానివల్నే ఇల్లంతా నడిశి తిరగసాగింది.

లచ్చ.—ఆఁహాఁ!

వెంక.— అదేందో అదేంది, ఆఁ ఆఁ అది సంజీవిగా వుండి వుండాలె

మల్ల.—ఔను గామాల. మరింగోటి ఇప్పుడేనండీ యింకా నెల్రోజులుకూడా గాలేదండి. మరీ—ఆముదాలపాల్లో, పన్నెండేండ్లపిల్లోడోడు, సారవకింద తాటిశెట్టెక్కి ఆణ్ణుండి కిందాపడ్డాడు. తలపుర్రె పగిలింది. కాలుశేతులు యిరిగింది. యెంటనే ఆ పిల్లోణ్ణినలుగురూ శేరి ఓమంచం మీ దేసుకొని యీనకాడికి తెచ్చినారు. ఆమొయిన యీన ఓ సత్తు

డబ్బానుండి వోమయినంయెత్తి ఒళ్లంతా రాశినాడు. మరి ఒక్కాలుగడియకల్లా ఆపిల్లోడు ఓరికో దెబ్బతగిలిందన్నట్టు లేశి, నిలబడుకొని, దోకుడుబిల్లాడేందుకు పారిపోయినాడు.

లచ్చ.—ఆఁ ! ఆఁ ! ఆఁ!

వెంక.—ఆయనొద్ద నిజంగా దేవామురుత ముండాలే.

మల్ల.—నిజెమే. ఆ యిసయం ఓరికీ సందేగం లేదండి.

లచ్చ.—"యెదకపోయిన తీగ కాళ్లకే సుట్టుకొన్నాది" అన్నట్టు. అల్లదిగో ఆ మాశే. దబ్బున యెళ్లి పిలుచుకొత్తాం, రా.

వెంక.—అమ్మోవ్ ! నీకు దండాలు. కలకాలం నూ నక్కంగుండాలె. మే మెళ్లొస్తాం.

మల్ల.—కాసి. మరి నే శెప్పిన ఎచ్చరికెమాత్తరం మరిశిపోవొద్దు.

లచ్చ.—అందుల్లో మరేం బయ్యెమొద్దు. మేమంతా సరిపరుస్తాం. మరి నూ వన్నట్టు ఆయనకు గులగులెత్తే గోకుతాంలే.

వెంక.—మాయదుష్టం మాయమ్మలాగ శిక్కినావ్ నూవు. మరి యీ పని కొనసాగుతుందని నా కేమో నమ్మకముండాది.

[ఇద్దఱును వెళ్లిపోదురు]

మల్ల.—[వారు వెళ్లిన మార్గమునే చూచుచు తన పని కొనసాగినందులకై తలయూచుచు వెళ్లిపోవును.]

మూఁడవరంగము – ఊరివెలుపలి యడవి.

[చేత నొక్క సారాయిబుడ్డితో గంగన్న పాడుచుండగా లచ్చన్నయును వెంకన్నయును ప్రవేశింతురు.]

గంగ.—(నఱికిన కట్టెలను చూచుచు) అబ్బ ! నిజంగా పూట పనికన్న యక్కువైంది. ఇంకా కొంచం అలుపుతీర్చుకుంటా (అని ఒక మొద్దుపై కూర్చుండి, బుడ్డిలోని సారా త్రాగి) ఓశ దీనబ్బడాలింది యీ యాల యిదేందో బలే వొగురుగుండాది. (పాడును). మల్లా తాగుతా. (త్రాగి) ఇంక మీదట వానంగడొద్దు. ఛూ. (పాడును).

వెంక.—ఎవరో పాడుతా కట్టెలు నరుకుతున్నట్లినబడుతుండాది. అది అతడేనా?

లచ్చ.—ఔ. అతడే సక్కంగా ఆయనొద్దికే వొచ్చినాం.

వెంక.—దగ్గిర కెల్దాం.

గంగ.—ఆః పిల్ల నాకొండ ఇంకోతూరి నిన్ను ముద్దేస్కుంటా. (మరల త్రాగి పాడుచు, వారు దగ్గఱకు రాగనే ఒకని వెంబడి నొకని జూచుచు తిన్నగా) దరిద్రం యెవరిల్లు?

వెంక.—నిజంగా ఇతడే అతడు.

లచ్చ.—ఆఁ, ఔ, ఆయనే. ఆమె మనకు శెప్పినాయనే. ఆయనే.

గంగ.—(వచ్చినవారిలో నొకడు వంగి దండము పెట్టబోవును. తనసీసా వా డెత్తుకొనునేమో నని దానిని మఱియొక

ప్రక్క నుంచును. రెండవవాడు వంగి దండమిడబోవును. వా డెత్తుకొనునేమోనని దానిని వివిధ వికారపు చేష్టలతో తన యొడిలో దాచుకొని) నన్నుసూశి వారేమో మాట్లా డుకుంటుండారు. ఏఁయిఁటో.

వెంక.—అయ్యా! మీరేగదాండి వొయిద్దెం గంగన్నగారు?.

గంగ.—ఏఁ. ఏమీ?

వెంక.—మీరేనా వొయిద్దెం గంగన్నగారు, అన్నానండి.

గంగ.—(ఒకని వెంబడి నొకని తేఱిపాఱఁజూచి)ఔనూ, కాదు. అది ఆయనవొల్ల మీ కేం గావాల్నో దాన్ని శేరుండా దా మాట.

వెంక.—మరేం యిసేసం లేదండి. ఆయన్నసూసి మా మణు సార దండాలు పెట్టాలె నని; అంతే, ఇంకేం లేదండి.

గంగ.—ఆఁ, అట్టయితే నాపేరే గంగన్న.

వెంక.—అయ్యా! మిమ్ము సూశినందుకు మాకు శానా సంతోసం గుండా దండి. మాకు బలే శానా అక్కరైన ఒక పని పడి మీవొద్దకొచ్చి నామండి. అది మీవొల్లే కావాల్సిన పనండి. అందుకు మీరు తోడుపడాల్నని కోర్తామండి.

గంగ.—అది నా యీ సొల్ప జీవనంతో శేరుంటేనండి మీకు తోడుపడ్డాన్కి. నేను శిద్దంగుండాను.

వెంక.—మామీద మీరు శానా దయగల్గి వుండారండి. అయ్యా! ఆఁ ఆఁ తలపాగ పెట్టుకోండి; యెండ యక్కువ.

లచ్చ.—తటాలున పెట్టుకోండి.

గంగ.—(తనలో) వీ రెంత మర్యాద మానులు గుండాను.

వెంక.—ఇంతా దూరం మిమ్మల్నెతుక్కొచ్చినామని మరేం

ఆశ్చెర్యపడొద్దండి. ఎప్పుడూ మంచి సామర్తెం గలోళ్ల నే జనులు యెతుక్కుంటారండి.

గంగ.— నిజమేనండి. కట్టెమోపులు కట్టే యిసయంలో నావొంటివారు యెక్కడాలేరు. అంటే, లోకంలోనే లేరండి.

వెంక.—ఆహాఁ! అయ్యా—

గంగ.— నేను కష్టపడేందుకు యెనక్కుతీయను. మరి నాపనా, బలే పొందిగ్గా ఉంటది. అది యిట్టుంటే బాగు, అని వోరు గాని శెప్పేందుకు యీ లుండదండి. ఊఁ హూఁ, ఉండనే ఉండదండి.

వెంక.—అయ్యా! మరి మే మొచ్చింది ఆపనిమీద గాదండి.

గంగ.—కాని, అయి నుచ్చవలానికి నూరు వంతున అమ్మతాను.

వెంక.—దయశేసి యిక ఆమాట యిడిశిపెడదామండి.

గంగ.—అంతకు తక్కువ యీయనని దిట్టంగా శెప్పుతుండా నండి.

వెంక.—అయ్యా. ఏదేది ఎట్టెట్టో అది మే మెరుగుదుమండి.

గంగ.—ఏదేది యెట్టెట్టో మీ రెరిగుంటే, నేనమ్మేది యిట్టా అని కూడా యెరుగుదురు.

వెంక.—యేళాకోళం శేస్తుండారండి. మరి—

గంగ.—యేళాకోళంగాదు, అంతకు తక్కువ తీయను.

వెంక.—దయశేయండి; మనం యేరే మాట మాట్టాడ్దామండి.

గంగ.—తక్కువ దర కిచ్చేవోరి నెవరినన్నా సూస్కోండి. దండ్లకేల; కావల్సినయ్యుండాయి. [illegible] తాయా. కాని, నేగట్టినయి.—

వెంక.—అయ్యో! ఈ మాటే మనకొద్దు. యిడిశిపెడదామండి.

గంగ.—నేను పెమాణికంగా శెప్తానండి, ఒక్కశిల్లిగవ్వ తగ్గినా. ఊఁహూఁ నే నీయనండి.

వెంక.—అబ్బా, గాశారం, గాశారం.

గంగ.—ఔనండి. నా మాట నమ్మండి, మీరంతా యివ్వాల్సిందే. నేను యెప్పుడూ అబద్దా లాడేవోణ్ణి గాను, అట్టా యెక్కువ శెప్పేవోణ్ణి గానండి!

వెంక.—ఆయ్యో! మీవొంటి గొప్పవారు ఇట్టా యెర్రియేసంతో పనికి మాలిన మాటాడ్డం తగదండి. యియంతా పరువు తక్కువండి. మీవొంటి మంచి సమర్తులైన వొయిద్దులు, మీ నేర్పులు, యిద్దెలు అన్నీ మరుగుపరుచుకొని యిట్టా యేసంతో ఉండటం తగదండి.

గంగ.—(తనలో) పిచ్చోడు గుండాడు.

వెంక.—అయ్యో! దయశేశి యీమాయలు మానేయండి.

గంగ.—ఏమీ?

లచ్చ.—ఈటక్కులు యిక్కడగాని యెక్కడగాని వొద్దండి. మరి, నే నెరిగిన య్యేమో సక్కగా యెరుగుదును.

గంగ.— మరేమి? మీరు శెప్ప నెంచిందేంది? నన్నెవ రనుకుండారు ?

వెంక.—మి మ్మెరుగుదుము. మీరు గొప్ప వొయిద్దులని.

గంగ.—ఓరి మీ వొయిద్దెం కాలిపోను! నేనుగాను; ఎప్పుడూ గాను.

వెంక.—(తనలో) వెర్రెక్కుండాది. (వానితో) ఇక నట్టంతా దాచొద్దండి, మాశాత జోరావరిపని తలపెట్టించొద్దండి.

గంగ.—అంటే ?

వెంక.—అంటే మాకు యిష్టంలేనిపని శెయ్యాల్సివొచ్చునండి.

గంగ.—ఓరి దేవుడా! దేవుడా! ఆఁ సరి, సరి; మీయిష్టమొచ్చినట్లు శేయండి. నేను వొయిద్దుడూ గాను; గియిద్దుడూ గాను. మీమాట లేమీ వొక్కటీ నాకు తెలవటం లేదు.

వెంక.—(లచ్చన్నతో) సరి. యిక మన మందు తినిపించాల్సిందనే తోస్తుంది. (గంగన్నతో) మరింగోతూరి అడగతామండి. మీరు పలానా అని ఒప్పుకోండి.

లచ్చ.—ఇదిగో, ఇక యీ మాయమాటలు మావొద్దొద్దు. మీరు వొయిద్దులని పరిస్కారంగా శెప్పేయండి.

గంగ.—నాకేమో తబ్బిబ్బాతుండాది.

వెంక.—అందరు యెరిగినదాన్ని లేదంటే లాబ మేమి?

లచ్చ.—ఈ బొంకేల? కార్యమేమి?

గంగ.—ఇద్గో, అయా! ఓపా లన్నా అదే, మరి యెయ్యిసార్లన్నా అదే; ఆ వొక్కమాటే. నేను వొయిద్దుడు గానూ అనేదే.

వెంక.—మీరు వొయిద్దులు గారా?

గంగ—కాను.

లచ్చ.—మీరు వొయిద్దులే గారు ?

గంగ.—కా నంటుంటె.

వెంక.—సరి. మీయిష్ట మట్టుంటే, మేమును అందుకు శిద్దం కావాల్సిందే—(ఇరువురును కర్రలతో వానిని బాదుదురు.)

గంగ.—ఆఁ! ఆఁ! ఆఁ! హాఁ! హాఁ! అయ్యయ్యా! అయ్యయ్యా! మీరు కోరినట్టంతా ఉంటాను, ఉంటాను.

వెంక.—మమ్మెందుకయ్యా యీ అన్యాయానికి బలమంతం శేస్తావు?

లచ్చ.—మాశాత యిట్టా శెయ్‌గూణ్ణి పని శేయించేందులో నీకేం మేలయ్యా?

వెంక.—ఇందుకై, యిదుగో నేను నా మణుసార యెసనపడ్తుండా; నిజమనుకో శెప్తుండా.

లచ్చ—మరి నేనూ శెప్తుండాను. సత్తె ప్పెమానకంగా, మాయబ్బతోడు యెసనపడుతుండా నని.

గంగ.—దేవుడా! దేవుడా! ఏం దీ గాశారం; కొంచం దయశేశి శెప్పండి. నే నేమి-వొయిద్దు డయ్యే దేమి ఇదేమి-యేళాకోళమా—యెగతాళా—మరి—మీకు మతి పోయిందా, లేక యెర్రా?

వెంక.—ఏమీ? మీ రింకా వొప్పుకోరా? మీరు వొయిద్దులు కారంటారా?

గంగ.—నేను వొయిద్దుణ్ణయి నాశనమైనాను.

లచ్చ.—నిజంగా మీరు వొయిద్దులు గారా ?

గంగ.—కాను. (వారు మజిల కొట్టుదురు) హాఁ, హాఁ, అయ్యయ్యో, అయ్యయ్యో. సరి సరి, అయ్యలారా! మీకు కాబట్టితే నే వొయిద్దుణ్ణే, వొయిద్దుణ్ణే. ఇంకా కావాలిస్తే మంత్రగాణ్ణికూడా. ఈదెబ్బలు తినేందుకన్నా మీరు చెప్పే దానికల్లా వొప్పుకొనేది మేలు.

వెంక.—ఆఁ ఆఁ. ఇప్పుడు సరి. దారికొచ్చినందుకు సంతోషం.

లచ్చ.—మీ రిప్పుడన్నా మాటలు యినేందుకు నామణుచు బలే ఆనందంగుండాది.

వెంక.—ఇదిగో (హృదయము తట్టిచూపుచు) ఈణ్ణుండి శెప్తా. సాలా కోర్తా మన్నించాల్నని.

లచ్చ.—మేం శేశిన యీ శాతలంతా పాటిం చొద్దని కోర్తానండి.

గంగ.—(తనలో) సుగపడ్డానురా దేవుడా! నేను నిజంగానే మోసపోలెనా, నేర్చుకోకనే వొయిద్దుణ్ణయినానా?

వెంక.—అయ్యా! మీరు పలానా అని వొప్పుకొంటిరి గాన యింకమీరు శింతించేందుకు కారణ ముండదు. మీరు బలే శానాసంతోషం పడపోతారండి.

గంగ.—సరేగాని. అయా! మీ రేమన్నా పొరబాటు పడ్డారేమో, నేను నిజంగా వొయిద్దుణ్ణేనా?

లచ్చ.—ఔను; నిజమే!

గంగ.—అట్లే, నిజమే?

వెంక.—సందేగం లేదు.

గంగ.—నే నెరిగి సచ్చినట్టే!

వెంక.—ఏమీ, మీవొంటి సామర్త్తెం గల్లోరు యీ లోకంలోనే లేరండి,

గంగ.—ఆఁ! హాఁ!

లచ్చ.—ఇన్నని తెలీదు గానిండి. యెందరెందరికో, యెన్నెన్నోరోగాలు కుదిర్శినారండి.

గంగ.—కుదిర్ని యేడిస్తి!

వెంక.—సచ్చి రొండు జాములై వొల్లకాటి కెత్తుకొనిపోను శిద్ధంగున్న ఒకఆడబాయశాలిని, ఏందో ఒక్క సుక్క మందు నోట్లో పోశి బతికేట్టు శేశినారండి.

గంగ.—నాశన మైన ట్టుండాది!

లచ్చ.—ఔనండి, ఆఁ నెల్నాళ్ళనాడు తాటిశెట్టుమీదనుండి, కిందాపడి, తల పగిలి, శేతులు కాళ్లు యిరుసుకొన్న పిల్లోణ్ణి, పన్నెండేండ్లోణ్ణి, యేదో మైనం రాశి, అప్పుడే లేశి దోకు డుబి ల్లాడుకొనేట్టు శేశినారండి.

గంగ.—మండిన ట్లుండది!

వెంక.—మరి మావొల్లనండి మీకు తృప్తిగా సంతోసం కలగ తడండి. మీరు కోరినంత డబ్బిస్తామండి. మీరుమాత్తరం మేము రమ్మన్నాసోటికి రావాల్నండి.

గంగ.—నేను కోరినంత డబ్బిస్తారా?

వెంక.—ఔనండి.

గంగ.—ఆమాటైతే నేను వొయిద్దుణ్ణే, అడ్డంలేదు. నే నది మరిశిపోయుణ్ణాను. ఆఁ యిప్పుడు గ్యాపకం వొచ్చింది. ఏం— ఏమి సమాచారం, నేను రావాల్సింది యాడికి?

వెంక.—మేము యెంటబెట్టుకొని పోతాం. ఆఁ, ఓశిన్నాయిడ కండిమాటలు పోయినాయండి.

గంగ.—ఓరి దేవుడా! నిజమే! నా కళ్ల బళ్లేదే!

వెంక.—యేమక మాటలే యితని కిష్టం. రండి; అయ్యా! రండి.

గంగ.—మరి పెద్ద శాలువు, జోలా అదీ లేకనే?

వెంక.—మే మేడన్నా తెచ్చిస్తాం లెండి.

గంగ.—అయితే యీ సీసామాత్తరం పట్టుకొనిరా. అందులో ఉండాయంతా. పోదాం రాండి.

(అందఱును వెళ్లిపోవుదురు.)

శ్రీ

విధిలేక వైద్యుఁడు.

రెండవయంకము - మొదటిరంగము.

గురప్పనాయునిగారి యిల్లు.

[గురప్పనాయుఁడు, వెంకన్న, లచ్చన్న, జానకి ప్రవేశము.]

వెంక.—ఔనండి, ఈపారి మీాకు సంతోషం కలుగుతుం దని తెలుస్తామండి. మేము వోక గొప్ప వోయిద్దుణ్ణి తెచ్చినామండి. అంతటివోఁడు ఈ లోకంలో లేడండి.

లచ్చ.—ఆహాహా! ఏమాచ్చెర్యం, ఎంతగెట్టివాడు! ఎవరన్నా సరే యీాన యెనక తనకలాడవల్సిందే. వారంతా ఈన కాలి యెడంకాలి శెప్పమీాది దుమ్ముకూడా తుడవసాలరండి.

వెంక.—ఇత డెన్నొ రోగాలు, అచ్చెర్యమైన రోగా లంతా కుదిరిశి నాడంట. బలే గొప్పవోడు.

లచ్చ.—ఈన సచ్చినవోరికికూడా మందిచ్చుండాడండి.

వెంక.—మరి నే నన్నాలాగు బుద్దిమాత్రం నిలకడ లేనివోఁడు. గాని అప్ప డప్పుడు అది కొంచెం మారినప్పుడండి—అతడు యింతటివోఁడా అని తోస్తదండి.

లచ్చ.—ఎప్పుడు సూశినా శోదుగ్గా మాటాడ్డమే ఆయన కష్టాలు. మరండి, మన్నించాల్నండి, కొందర నేట్టు కీలు తక్కువ్వాడండి.

వెంక.—కాని, నిజంగా అయ్యంతా ఆయన యిద్దెలండీ. కొన్ని యేళ్లల్లోనండీ ఆయన ఓరికీ తెలియనియ్యంతా శెప్పతుంటాడండి.

లచ్చ.—మరిగానిండి, సఁతలాయించుకొని మాట్టాడ సాగితేనండీ శాతపుస్తకం పట్టుకొని సదివేట్టు దబదబదబ మాట్టాడేవోడండి.

వెంక.—ఆ డేడ సూశినా ఆయన పేరేనండి. వోర్ని సూశినా ఆయ గొద్దకు రావటమే.

గుర.—ఆయనను చూడవలె నని నాకు చాల కోరికగా

వైంది గావాలె. ఇట్టా శిన్నపిల్లల రోగాలు కుదర్పతగ్గా వారు సక్కని చిన్న మొగాళ్లే.

గుర.—ఇట్టి స్థితియం దామెను ఎవరుగాని కోరుదురా. నేను ఆమెకు పెండ్లిచేయ నెంచినప్పుడు వలదని ఆమె ఆటంకపరిచియుండలేదా?

జాన.—ఔను, ఏంతేమి? ఆమెకు యిష్టంలేని వానికి ఆమెనిస్తా నంటిరి. ఆమె కోరుకున్న లింగంనాయని కేల ఆమెనీరాదూ అంటా. ఆయన కిస్తే ఆమె సుకం గుంటది. ఆయ నేమో ఈమెను ఇప్పుడూ యింత రోగంతో ఉణ్ణా చేసుకుంటాడు; నిశ్చయం.

గుర.—లింగమనాయుడు సరిపడదు. నేను చెప్పిన అతనివలె యితనికి ఆస్తి లేదు.

జాన.—ఇతనికీ ఒక చిన్నాయ నుండాడు. ఆయున డబ్బుగల్లోడు. ఆయాస్తంతా యితనికే రాగల్దు.

గుర.—ఇవన్నియు గొంతెమ కోరికలు. అందరాని పండ్లకు చేతులు సాచినట్లు. అడియాశ పొడియాశ దుఃఖమునకు కారణం. రేపటి పప్పుకూటికన్న నేటి గంజిమెతుకులే మేలు. ఎప్పుడెప్పు డాయనచచ్చునా ఆస్తి మనకు వచ్చునా అని నోరు తెఱచుకొనియుండు వారసుదారుల నోరూరు కోరికల దీర్చుటకు మృత్యుదేవత అవసరపడుచుండలేదు. ఇటువంటి ఆశలకు ఎప్పుడును అంత్యమే లేదు.

జాన.—ఏ దెట్టుణ్ణా నేనూ—యెన్నోమాట్లు వినియుండాను, డబ్బుండే దానికన్నా ఆలు మగలు గుండేది మేలసి. యేతల్లి తండ్రులొద్ద సూశినా 'వాని కేం. తాస్తి' 'ఏని

కేం తాస్తి' అని అడిగేచెడ్డా వాడు కుండాది. ఇదిగో సూడండి! యెంకటప్ప నాయుడుగారు కోరి కోరి, యిచారించి యిచారించి, శానా ఆస్తి గల్లోడు, మరీ – మంచి మంచి బూములు గల్లోడు. అని కొండప్పనాయని కొడుక్కుకూతు నిచ్చినాడు. ఇప్పుడు కూటికికూడా లేక కూలినాలి చేస్తూ కూ కుండాడు. ఇ దోటి సాలదా మన కళ్ల ముందే. సుకం లేక యిం కెన్ని ఉంటే యేమండి. నాకూతుర్ని యిట్లాబూములు గ్రామాలు గల్లోనికి యిచ్చేందుకన్నా అది కోరే మంచిదిట్టమైన మొగానికే యిత్తును.

గుర.—దాయీ! చాలు నీ యధిక ప్రసంగము. నోరు మూయుము; నీపుణ్యా మగును. చాల గాశి పెట్టుకొనబోకు.

లచ్చి.—దాయీ! ఇగ సాలించు. నూ వాగనూ వొద్దు; కరే పాకు కోయనూ వొద్దు. అయ్యగారికి నీ తోలువాయి అక్కర్లేదు. ఏంయిం గావాల్నో వారికి తెల్సు. నీవొల్లా ఆయనకు గావాల్సిం దంతా బిడ్డకు పాలే, గాని, తప్పె టోయింపు గాదు. ఆయన అమ్మాయికి నాయన; ఆమె సుకం గుండేందుకు ఏమేం గావాల్నో శెయ్యాల్నో ఆయన సక్కంగా యెరుగును.

గుర.—తిన్నగా! తిన్నగా! లచ్చిగా! తిన్నగా!

లచ్చి.—దాని గెర్వం అణిశి, యెజమాన్లకాడ యెట్టా నడుసుకోవాల్నో నేర్పాలెనండి.

గుర.—మంచిది; అందు కీ అభినయ మేల?

[గంగన్నయు - వెంకడును ప్రవేశము.]

వెంక.—అయ్యా! యిదిగో వొయిద్దులు వొచ్చినారండి.

గుర.—అయ్యా! మిమ్ము చూడగల్గినందుకు నాకు చాలా సంతోషము. రండి కూర్చోండి. మీవలన మాకు గొప్ప అగత్యం పుట్టిందండి.

గంగ.—భారతంలో యేమి శెప్పి ఉన్నాదంటే-మన మిద్దరూ —తలపాగలతో నుండాల్నని.

గుర.—భారతములో నంటారా?

గంగ.—ఔను.

గుర.—ఏ ఘట్టములోనో దయచేసెదరా?

గంగ.—తలపాగల గట్టాన.

గుర.—సరే, సరేనండి. భారతములో చెప్పినప్పుడు నిజముగనే ఉండవలెను.

గంగ.—శానా ఆశ్చర్యమైన సంగతులు యినుటశాత—వొయిద్దులుగారూ—

గుర.—తా మిప్పు డెవరితో మాట్లాడెదరో? దయచేసి-

గంగ.—మాతో.

గుర.—నేను వైద్యుఁడనుగానే.

గంగ.—మీరు వొయిద్దులు గారా?

గుర.—కాను. నిజముగా నేను కాను.

గంగ.—(కఱ్ఱతోఁ గొట్టుచు) నిజముగా?

గుర.—నిజముగనే. ఆహాఁ—హాఁ—హాఁ—

గంగ.—(దెబ్బలునిలిపి) ఇక మీరు వొయిద్దులే; నే నేర్చిందంతే.

గుర.—ఈదయ్యము నెక్కడనుండి తెచ్చితిరిరా యిక్కడికి?

వెంక.—ఇతడు కొంచెం యింత్తైన వొయిద్దు డని ముందే మనివి శేయలేదాండి.

గుర.—సరి సరి. ఇక నితని వింత చేష్టలను ఇం కెక్కడ నైన చేసి కోనిండు; పంపివేయండి. చాలు చాలు.

లచ్చ.—ఇ యంతా మీ రంతగా పాటించొద్దండి. ఇయంతా అతని యేడుకలు.

గుర.—ఇట్టి వేడుకలు నాకు సరిపడవు.

గంగ.—అయ్యా! నన్ను మన్నించాల్నండీ యీ శాతలకు. యేడు కొంటాను.

గుర.—తమ దాసుఁడనండి.

గంగ.—నేను శానా యెసన పడ్తానండి.

గుర.—పరవా లేదు.

గంగ.—ఈకర్రతో—

గుర.—మరేమీ బాధకం లే దండి.

గంగ.—మిమ్ము బాదినందుకు—

గుర.—ఇక దాన్నిగురించి ప్రస్తావనే వలదండి. ఆఁ-మరి నాకొక్కకొమార్తె యున్నదండి. ఆమెకు ఏదో ఒక వింతయైన రోగము వచ్చియున్నది.

గంగ.—శానా సంతోషం, మీకూతురికి నేను కావాల్సి వొచ్చినందుకు. ఇంతే కాదండీ. మీకూ-మరి-మీ కుటుంబంలో అందరికీ నే కాబట్టి యుండాల్ననిఁ మనుసార కోరుతుడానండి.

గుర.—తమ కిట్టి కోరిక లున్నందులకు నేను చాల సంతోషించెదనండి.

గంగ.—ఇద్దోనండి! నేను యదార్తంగా శెప్తుండాను, నా మణుసార మాటాడుతుండా నని.

గుర.—తాము నన్ను చాల గౌరవించుచున్నారు.

గంగ.—ఏఁ, మీ కొమార్తె పే రేమండి?

గుర.—లక్కమ్మండి.

గంగ.—లక్కమ్మ, లక్కమ్మ, ఆఁ మంచి పే రే; మందులకు తగిన పేరే లక్కమ్మ, లక్కమ్మ.

గుర.—ఆమె యెట్లున్నదో చూచి వచ్చెదనండి.

గంగ.—సరి. ఆఁ, అది యెవ రా పొడుగాఁటి బాయశాలి ?

గుర.—మాయింటి దాదండి.

[గురప్పనాయఁడు వెళ్లును.]

గంగ.—ఆఁ హాఁ. ఏ మందం, ఏ మందం, ఆఁ హాఁ, ఎంత సొగుసుగా ఉండాది. ఆ హా హా. దాయీ! ఇదిగో వొయిద్దులవారు దాయమ్మ గారికి గులాములు. నేను నీ వొడిలో పాప గుండగోర్తా. దాయమ్మా! నాసదువు సామర్తెం నా నేర్పు అన్నీ నీ పాదాల్కాడ నజరు.

లచ్చ.—అయ్యో వొయిద్దులూ! యిగో నా బార్యజోలికి పోబాకంటూ?

గంగ.—ఏమీ! ఆయిడె నీ బార్యా?

లచ్చి.—ఔను.

గంగ.—(లచ్చన్నను కౌగలించుకొనునట్లు అభినయించి) ఆఁ

హాఁ, అట్టనా, నే నెరగనే, అయితే మీ యిద్దరి యిసయమై నాకు శానా సంతోసం, ఆనందం. (జానకిని నిజముగానే కౌగలించుకొనును.)

లచ్చి—(గంగన్నను ఈవలికి యీడ్చి) ఇద్దో ఆ ప నొద్దంటుంటె.

గంగ.—మీ రిద్దరు ఓటిగా శేరినందుకు నాకు నిజంగా సంతోసం గుండది. ఇట్టాంటి సొంపు, ఇంపు, పెంపు గల్లా శిన్నది నీకు యిల్లాలు గున్నందుకు నిన్ను కొనాడుతుండాను, (కౌగలించుకొనునట్లు అభినయించును). నీవొంటి మొగుడు ఆయిడకు కల్గినందుక్కా ఆయిణ్ణి కొనాడుచుండాను (జానకిని కౌగలించుకొనును).

లచ్చ.—(మరల గంగన్నను ఈవలి కీడ్చుచు) ఈ పొగుడింపులు కట్టిపెట్టి కొంచం దూరం గుండు. దాన్ని అంటబోకు శెప్తా, తెలిశిందా?

గంగ.—ఇంతా అనుకూలంగా మీ యిద్దర్ని కూర్చినందుకు నేను సంతోసపడ్తాను.

లచ్చ.—నాతో యెంతైనా సరే గాని, మరి, నా బార్యతో శెల్లాటం మాత్తరం యిడిశిపెట్టు.

గంగ.—మీ రిద్ద రింత సుకం గుండా రని నా మణుసులో మీపైన ప్రేమ సరిసమానం గుండది. నీపై నా కుండే ప్రేమకు నిన్ను కౌగిలించుకుంటే (అభినయించును) ఆయిడపై నా కుండే ప్రేమకు ఆయిడెను కౌగిలించుకుంటాను. (కౌగలించుకొనును).

లచ్చ.—(మరల గంగన్నను ఈవలి కీడ్చి) మా యబ్బతోడు, నా బలేఅసాద్దు డయ్యా!

(గురప్పనాయుఁడు మఱల ప్రవేశించును.)

గుర.—మా అమ్మాయి యిక్కడికే వచ్చుచున్నదండి.

గంగ.—ఆమెకై నేనూ శిద్దం గుండాను. నాయన్నిమందులతో. ఏ-మీకుటుంబంలో నాకు శానా సంతోసం ఉండేందు శాతనండి ముందుగా మీదాయి బల్లు పరిచ్చశేశి సూస్తానండి. (దాయి చేతిని పట్టుకొనబోవును.)

(గురప్పనాయుఁడు వెళ్లును.)

లచ్చ.—(గంగన్నను ఈవలికి పడద్రోసి) కూడదు, కూడదు. నేనే సూడ్టం లేదూ—

గంగ.—దాయీ వోల్లు సక్కందో కాదో సూడ్టం వోయిద్దుల పని.

లచ్చ.—అది నీ పని కానే కాదు హుం. ముందు నిన్ను తన్నిస్తాసూశు.

గంగ.—ఏమీ! వోయిద్దుణ్ణే గదమాయిస్తుండావా? తొలగిపో దూరంగా!

లచ్చ.—వోయిద్దుడుగాని గియిద్దుడుగాని, దుమ్ము బరాబరి నాకు.

గంగ.—(చిరచిరలాడుచు) ఇదిగో నీకు బెట్ట గలిగిస్తా నుండు.

జాన.—(లచ్చన్నను అవలికి ద్రోసి). తొలగిపో అవతలికి; నేనేం పెద్దదాన్ని గానా. నన్నేమన్నా శేయగూడందిశేస్తే జాగ్రతగుండలేనా?

లచ్చ.—అణ్ణె నీపై బణ్ణేను. ఊఁ హుఁ, తాకనీను.

గంగ.—ఓరి శిగ్గుమాలినోడా! బార్యపై యెంత అనుమానంరా.

[గురప్పనాయుఁడు మఱలప్రవేశించును.]

గురప్ప.—ఇదిగోనండి అమ్మాయి కూటములో ఉన్నది; పోదమురండి.

(అందఱును వెళ్లిపోవుదురు.)

రెండవయంకము - రెండవరంగము.

గురప్పనాయుఁడిగారింటిలోని కూటము.

[గంగన్న, గురప్పనాయుఁడు, లచ్చన్న, జానకి, లక్కమ్మయు ప్రవేశము.]

గంగ.—రోగి యీమేనా?

గుర.—ఔను, నాకుండునది యీయొక్క కూతురేనండి; దీని కేదైనా విపరీత మైన నేను బ్రతుకచాలనండి.

గంగ.—హాఁ, హాఁ, అట్టి దేదీ చేయానీకండి? వాఁయిద్దుని శేతి మాత్తర లేనిదీ వాఁయికుంట యాత్తర గూడదు. (ఆమెను చక్కగాచూచి) ఈమె యెంతమాత్తరం ఋరసమైన రోగి గాదు. రోగం లేనిమంచి పుష్టిగల్లోనికి అన్నియిదాలా తగిన బార్యయే.

లక్క.—(నవ్వును.)

గుర.—అయ్యా! మీ రీమెను నవ్వించితిరి.

గంగ.—మంచిదాయె. వాఁయిద్దుడు రోగిని నవ్విస్తే అది శానా మంచిగుర్తు. ఉఁ, సరి, ఏఁ, ఏమి సమాశారం, నీ కేమి యాది, నీ కెక్కడ నెప్పులు.

లక్క.—(సంజ్ఞలచే) హా-హీ-హు

గంగ.—ఆఁ! ఏమిది?

లక్క.—హా-హీ-హు-హే.

గంగ.—ఏమీ?

లక్క.—హా-హీ-హు-హే.

గంగ. హా-హీ-హు-హే-నా కేం తెల్లేదు. ఏందీ దయ్యాల బాస?

గుర.—అయ్యా! అదేనండి ఆమె బాధ; రోగం. ఆమెకు ఈమూగతన మెట్లువచ్చినదో ఆ కారణం మాకు తెలియ లేదండి. ఈయాపత్తువలననండి యీమె విహాహం నిలిపి పెట్టవలసివచ్చినది.

గంగ.—అ దెందువొల్ల?

గుర.—ఈమెను పెండ్లాడ నెంచి నాతఁడు, రోగం కుదిరితేనే గాని పెండ్లినిశ్చయించుకో నంటాఁడు.

గంగ.—ఎవడా యెర్రోడు; బార్య మూగగా వుండగూడ్డనేవాఁడు. దైవాదీనంగా నా బార్య కేగనా యీ రోగ మొచ్చిందా దాన్ని వాశిశేయకుండా వుండేందుకు ప్రయత్నం చేస్తున్నేన.

గుర.—మంచిదండి! ఏఁ--యీవిషయములో మీరు మీసామర్థ్యమంతయు చూపి, యీరోగం కుదుర్పవలెనండి. నేవేడు కొనునదంతే.

గంగ.—మరేం బయపడొద్దు. ఏదీ నీ శెయ్ సూణ్ణి, (నాడి పరీక్షించి) ఆఁ, మరి నాడి శెప్పుతుండాది మీ కొమార్తె మూగ అని.

గుర.—అవును. అదేనండి ఆమె నిజమైన రోగము. మీరు అప్పుడే కనిపెట్టితిరండి.

గంగ.—ఆఁ హాఁ.

జాన.—సూడండాయన యెట్ట కనిపెట్టేశినాడో ఆమె కేం రోగ మని.

గంగ.—మావాంటి గొప్పగొప్ప వాయిద్దులు, అట్టాంటి వంతా యెంటనేకనిపెట్టేస్తాం. కాని, తెలియి లేనివోళ్లు కలవరపడి అది యిది, ఇది అది, అని మీతో నంటారు. కాని, నేను మాత్తరం ఏదీ మొట్టమొదట సూస్తనే గురి కొట్టినట్లు చెప్పేస్తా. ఇదిగో యిప్పుడుశెప్తా సూడండి, మీ కొమార్తె మూగ.

గుర.—ఔను ఔను. అది యెట్లు వచ్చినదో దానిని తెలుపవలె నని కోరెదనండి.

గంగ.—అది శానా సులబం ! అది మాట్లాడే శక్తిపోయినందు శాత కలిగింది.

గుర.—మంచిది కానిండు, ఆమాటలాడేశక్తి పోవుటకు కారణమేమో ?

గంగ.—ఆ యిసయంలో మాశాస్తరం అంతా ఏ మంటుందంటే—ఏఁ నాలిక కదిలేందుకు అడ్డం కలిగేందువొల్ల కలగత దని—

గుర.—అయినాగానిండు, ఆ కదలికకు అడ్డం కలిగే విషయమై తమ అభిప్రాయ మేమండి?

గంగ.—ఆ యిసయంలో బాస్కరాశార్లయ్యావోరు ఏ మంటారంటే—ఏఁ, శానా శానా దివ్యెమైన యిసయాలంతా అంటుండారు.

గుర.—ఔను; ఉండునండి.

గంగ.—ఆఁ, అతడు శానా గొప్పవాడైతే!

గుర.—సందేహం లేదండి.

గంగ.—శానా శానా గొప్పవాడు. నా కన్నా యింత గొప్పవాడు—మరి మన మొదటి మాటండి—అది ఆఁ—కొన్ని శెడ్డ నీరులవొల్ల కలగత దని నా తలపు. దాన్నే మావాంటి వాయిద్దులు కసురునీ రంటాం. కసురు—అంటే—కసురునీరు. అది, మనం ఊపిరిడస్తమే ఆ గాలీ రోగ తత్తవంలో శేరి కలిగించే ఒక యిదమైన పొగ. అది మన వొంట్లో శేరి—ఈఁ—ఏఁ—మన మనుకొనేట్టు ఆ—ఆ—ఆ—మీకు సంస్రుతం తెలుసునా?

గుర.—ఒక అక్షరముకూడ తెలియదు.

గంగ.—(ఆశ్చర్యముతో లేచి) మీకు సంస్రుతం తెలియనే తెలీదా?

గుర.— తెలియదండీ.

గంగ.—(పెక్కువికారపు చేష్టలతో) అస్తి శరమాణాం వాక్కుదోరణాం అమరం శబ్దమంజరీణాం ఇళా పింగళ నాడీనాం, నాడి—నాడి—అంటే నాడి, వాయూనాం ఆదిత్యోబాను, సోమో యిందు, మూలపూరాషాడ శోబనం అతిగండం—ఏ—గండం గండం- ఔను, కర్కటం మర్కటం నరం వానరం దన్వంతరీణాం, కూజింతం రామ రామేతి రామస్య రామయోః రామాణాం, ఆఁ ఔను ఔను శాంతాకారం—కారం-ఆ—బుజగ శయనం పెద్దనాబిం, అపర్ణా పార్వతి దురద, కాదు కాదు దురద కాదు, దురగా రామో దాశరదం అబరవీత్ అబ్బరవీత్—

గుర.—ఆహాహా! నే నేల చదువక పోయితినో!

జాన.—ఎంత గెట్టివాడీన, ఆఁ!

లచ్చ.—ఔను ఔను - బలే బలే బా గుండాది - బా గుండాది. కాని ఈన శెప్పేది అచ్చరంకూడా తెల్లేదే, ఏఁ.

గంగ.—అన్నట్టు పొగవలె వుండే ఆవిరి గాలితో శేరి యెడం పక్కవుండే కారిజం అంటే కాలకండం, కాలేయం, నురుగుదబ్బ మీదగా, కుడితట్టు వుండే రత్తాశయం అంటే హృదయం, గుండె, గుండెకాయ వొద్దకు పారేప్పుడు, మెదడులో అంటే సంస్కృతంలో బడబానలం అంటారు. ఊపిరితిత్తి-అంటే హిందూస్తానిలో హారం హారంఅంటారు, పేగులగుండా పారి, మాంసగందం అంటే కన్నడంలో ఉచ్చుగండ అనే మెడలో శేరి లోపలి వోయువు బయిటికిని బైటి వోయువు లోనికిని పోనీక, ఆటంకం శేస్తూ బిగించుకొని వుండేదువొల్ల—ఏఁ—యిక్కణ్ణే సక్కంగా గమనించి యినాల్నండి.

గుర.—సరేనండి.

గంగ.—ఏఁ - బిగించినట్టుండి, శియ్యాబెట్టి, వాతం పిత్తం శ్లేషం మూత్రం మలం - ఏఁ - ఇక్కణ్ణే మరింత ఉసారుగా యినాలెనండి.

గుర.—విం టున్నానండి.

గంగ.—అంతా ఓటిగా శేరి, కలిశిపోయి, ముందువి యెనక యెనకదిముందై, ఆ యీసు గుణంలో యెక్కవగా సమ్మందం పడి అంతరంగంలో నాదాన్ని అణిశేశినందుకాత ఆ

వాయువు లుండయే అయి మయిసం గార్దబం కర్కటం మర్కటం కుక్కటంతో శేరి, సంకరం గోపాళం గోయిందం పురానంగా కలిశిపోయి, వాక్కను ఆటంక పరస్తుండయి. అయి మీ కొమార్తె మూగ ఔటకు కారణం.

జాన.—ఎంత సక్కంగా, యివరంగా, శెప్పతుండాడీ వొయిద్దుడు.

లచ్చ.—నా నోట్లో యిట్టి మాట లేల రానీడో ఆ పాడు దేముడు!

గుర.—ఇంతకన్నా యెవ్వరూ వివరించి చెప్పలేరు - ఆ! హా, హా, హా. కాసింతు! ఇందులో నా కొక్క కలవరము కలిగినదండి - గుండెకాయ కారిజముల ఉనికి. మీరు వానిని వేరువేరు చోట్లలోమార్చి చెప్పిన ట్లున్నది. గుండెకాయ యెడమప్రక్కను కారిజము కుడిప్రక్కను గదా.

గంగ.—ఔను - అయి ముందట్టే. ఇప్పుడు మేము అంతా మార్చేశినాం - మందు మాకులుకూడా యిప్పుడు యేరే యిదంగా యిస్తుండాము.

గుర.—ఓ-అట్లా-అది నే నెరుఁగను. తెలియక అడిగినందులకు క్షమింపవలెను.

గంగ.—మరేం పర్వాలేదులెండి. మాంవాలె మీకు అంత నేర్పు అక్కల్లేదు సూడండి.

గుర.—హుఁ-హుఁ-హుఁ-ఔను, నిజమే—మరి యీ రోగమునకు మీరేమి చేయవచ్చు ననెదరు.

గంగ.—నే నేం శెయ్యొచ్చు నంటానా?—

గుర.—ఔను.

గంగ.—నే నేమి శేయమంటా నంటే. ఆయిణ్ణి మల్లా పక్కపై పండుకోబెట్టి, మందుగ్గాను శానా మంచి తేలైన కొండతేనెలో అరటిపండు నానెట్టి తినిపించాలె నంటా. మరి—కావాల్సినంత తినిపించాలె.

గురు.—అదేమండి?

గంగ.—ఏమా! అరటిపండు తేనె కలిస్తే అందులో ఒక యిదమైన మదనంపుడతది. అది మాటాడేందుకు శక్తికలగజేస్తది. శిలకలకు వాటిని యిస్తారే సూస్తిరా? అందుశాతనే కదా శిలకలు మాటాడ్టం మీరెరగరా?

గుర.—అవును; అదినిజమే. ఆహాఁ—ఎంత గొప్పవారండి! ఎవరక్కడ? వెల్లి తేనె, అరటిపండ్లు కావలసినంత పట్టుకొనిరండు.

(లచ్చన్న వెళ్లిపోవును.)

గంగ.—సరి; యింక నేను మల్లా రాత్తిరి కొచ్చి కనుక్కొంటా ఎట్టున్నాదో అని. (దాదితో) ఇదిగో! నూ కాస్తుందు అయ్యా! మీ దాదికి కొంచెం మం దియాల్సుండదండి.

జాన.—ఎవరికి? నాకా? నేను బాగా దిట్టంగానే ఉండాను.

గంగ.—అందుకే మం దీయాలె దాయీ, అందుకే మం దీయాలె. రోగంలేక శానా బాగా దిట్టం గుండేదే రోగాని క్కారణం. నీకు తిన్నగాజలగ ల్కరిపించి ఒంట్లో నీరు తీశేయించాల. ఆ యెనక లోనికి అగిత్తెం మం దిప్పించాల.

గుర.—అయితే ఏమండీ! ఈ పద్ధతి నాకేమీ బోధపడలేదండి—రోగం లేనివారికి ఒంట్లో నీరు తీయించడ మేల?

గంగ.—అందుల్లో శెరుపు లేదు గాని, మేలు మాత్తరం కద్దు దప్పి తీర్చుకొనేందుకు నీల్లు తాగేట్టు, ఇక రాబొయ్యే రోగాన్ని ఆపేందుకు నీరు తీయించటం మేలండి.

జాన.—వెల్లిపోవయ్యా వెల్లిపో! వాటినంతా నేను గవ్వాకు బరాబరి శేయను.

గంగ.—అయితే నా మందు వొద్దంటావా? సరి. నిన్ను దారికి తేగలనులే. అయ్యా! యిక నేను శెలవు తీసుకుంటానండి.—

గుర.—ఒక్క నిమిషము దయచేయండి.

గంగ.—ఏం గావలె?

గుర.—మీకు మీ కట్న మిచ్చుటకండి.

గంగ.—(చెయి చాచి) మరేమి అవసరం లేదులెండి.

గుర.—ఉండనిండు.

గంగ.—నేనండీ – ఆ – డబ్బుకు వొయిద్దెం శేయటం లేదండి.

గుర.—నే నెరుగుదునండి. ఇవిగో తీసికోండి. (తాంబూలముతో ఇచ్చును. తీసికొని మంచివేనా యని తట్టిచూచును).

గంగ.—నేను డబ్బాశ గల్లోడు గానండి.

గురు.—నేను చక్కఁగా నెఱుఁగుదును.

గంగ.—ఇంక నాకు శెలవండి.

గుర.—సరి, సరి.

(ఇరువురును వెళ్లిపోవుదురు.)

రెండవయంకము – మూడవరంగము.

ఊరి వెలుపలి ప్రదేశము.

[గంగన్న ప్రవేశము.]

గంగ.—(చేతిలోని రూపాయలను చూచుకొనుచు) మెట్టుకు యిందులో నష్ట మేమీ కలగలేదు. కాని—

[లింగమనాయఁడు ప్రవేశించును.]

లింగ.—మీకుగాను నేను కొంతసేపటెనుండీ, కాచుకొని యున్నానండి. మీవల్ల నా కొక్క ఉపకారం కావలెనండి.

గంగ.—ఆహాఁ. (అని నాడినిచూచి) నీకు వొళ్లేంబా గుండ్లేదు.

లింగ.—నా కేమీ వ్యాధి లేదండి. ఏఁ, అందుకు గాదండి నేను మీవద్దకు వచ్చింది.

గంగ.—నీకు వొళ్లేం లేకుంటే ఆ కూత ముందే యేల కూయ రాదు?

లింగ.—లేదండి. మరి నా సమాచారం టూకీగా చెప్పతా నండి. నాపేరు లింగమనాయ డంటారు. మీ రిందాకా వైద్యంచేసివచ్చిన గురప్పనాయుడిగారి కొమార్తె లక్కమ్మపై మోహము కొనియున్నానండి. ఆమె తండ్రి కోపం వల్ల మేము ఒకరి నొకరు చూచుటకు యేమాత్రపు వీలు లేకున్నదండి. అందువల్ల ఈమోహాము విషయమై మీరు కొంచెము సహాయము చేయవలె నని ప్రార్థిస్తున్నానండి. అంటే ఆమెతో నేను వొక కొన్ని మాట లాడుటకు వన్ని యుండుయుక్తి సాధనములలో మీ సహాయము నాకు అవశ్యంగా కావలెనండి. నా ప్రాణము, నా సుఖము, అంతా ఈ కార్యమును అనుసరించి ఉన్నదండి.

గంగ.—(కోపముతో) న న్నేవ రనుకొన్నావు? నీ యీ మరులు యిసయంలో నన్ను తోడుపడ మనేందుకు నీ కేం పోతరమా? బలే గొప్ప వొయిద్దుణ్ణి! నన్ను – నన్ను— నన్ను—ఈ బిసాత్ నామరదా బడవా పనికి రమ్మంటావా? నా పరువేం? నా పెత్తనమేం? బడివే!

లింగ.—అయ్యా! అయ్యా! అరవబోకండి. అరవబోకండి.

గంగ.—నేను అరస్తాను; కేక లేస్తాను. తలపాగుకుపట్టిన దొంగా!

లింగ.—మెల్లగానండి మెల్లగా, మెల్లగా.

గంగ.—పరువులేని కుక్కా!

లింగ.—అయ్యా! మిమ్ము వేడుకొంటానండి. అరవొద్దండి— అరవొద్దు.

గంగ.—నే నెవ రైందీ తెలుపుతా వుండు. ఇంతా తల బిరుసా?

లింగ.—(ఒడినుండి రూపాయల తిత్తి నెత్తి యిచ్చుచు) అయ్యా! వొయిద్దులుగారూ!

గంగ.—ఇట్టాఁటి పని శెయ్యమనేందుకు—

లింగ.—(తిత్తిసిచ్చును.)

గంగ.—(తిత్తితీసికొని) హి-హి-హి- ఇది మీ మాట గాదండి. మీరు బలే బలే శానా శానా గొప్పవోరు. మీకు తోడుపడేందుకు నేను శిద్దంగుండాను. సంతోషంగా మీపని శేస్తాను. కాని—ఈ లోకంలో కొందరు పోగురు పోతు లుండారండీ. వారు పరువు పెట్టిస్తా యెరక్క యేం శేంటో మాట్టాడుతారండి. అట్టినోర్ని శెస్తా నాకు బలే కోపం కలగశేస్తారు.

లింగ.—దయచేసి నన్ను క్షమించవలెనండీ, నేను అవసరపడినందుకై.

గంగ.—మరేం బాదకం లేదు. ఇప్డు కావాల్సిన పనేం జెప్పు.

లింగ.—మ రిప్పుడండి! ఆమెకుఉండేరోగం, నిజంగా అబద్దపు రోగమండి. వైద్యు లందరు తమ తమ శక్తికొలది ఆ విషయంలో తర్కించి తర్కించి చూచిరి. అందులో ఒకడు ఆరోగం మెదడులో పుట్టిందనీ. ఒకడు పేగుల్లో పుట్టిందనీ, ఇం కొకడు హృదయంలో కల్గిందనీ, మరియొకడు కాలేయంలోని దనీ, ఇన్ని విధములుగా చెప్పసాగిరి. మెట్టుకు దీనికి ముఖ్యకారణ మేమో మోహాము. ఆమెకు యిష్టంలేని ఒకణ్ణి పెండ్లి చేసుకోమని తండ్రి బలవంతం చేస్తున్నాడు. దాన్ని ఆపుటకు ఆమె ఆయుక్తి చేసి మూగ

యెత్తు యెత్తింది. ఆ-మనంయిద్దరూఇక్కణ్ణుంటేయెవరైనా చూచిపోదురు. ఇక్కణ్ణుండి వెళ్లిపోదము. పోతూ పోతూ, దారిలో, మీవల్ల నా కేం సహాయం కావలెనో తెలుపు కొంటానండి.

గంగ.—మంచిది, మంచిది, అట్లే. నీమగులు నాకెక్కడలేని శివంపుట్టించింది. ఎన్ని మందులన్నా యిచ్చి ఆయిణ్ణి నీకు దక్కిస్తాలే.

(ఇరువురును వెళ్లిపోవుదురు.)

శ్రీ

విధిలేక వైద్యుఁడు.

మూఁడవయంకము - మొదటిరంగము.

ఊరిబయలు.

[గంగన్నయు, లింగమనాయుఁడును ప్రవేశము.]

లింగ.— నే నంత చేతకానివాడుగా నుందు నని యెంచను; అదీకాక ఆమె తండ్రి న న్నెప్పుడూ చూచిందే లేదు. కనుక అతణ్ణి యేమరించుటకు ఈ వేషము చాలు ననుకొనెదను.

గంగ.—అడ్డంలేక.

లింగ.— కాని, వారితో మాట్లాడేటప్పుడు నడుమ ఉపయోగించుటకు, ఒక్క అయిదారు పెద్దపెద్ద వైద్యశాస్త్ర పదములు తెలిసివుంటే చక్కగా నుండును! అప్పుడు నేను మరింత నేర్పరి యనిపించుకొందును.

గంగ.— ఆఁ-పిచ్చి. ఏమీ అక్కర్లేదు. యేసమే చాలును. అందుల్లో నీకు తెల్సిందాని కన్నా నాకెక్క వేం తెలీదు.

లింగ.— ఏమీ?

గంగ.— నేను వొయిద్దె మెరిగి నాశమైనట్టే! ఆఁ, నూ మంచిగొప్పోడు. నాతో నీరగిశ్నెం శెప్పినట్టే నీతో నారగిశ్నెం శెప్పేస్తా యును. (అని చెవిలో గుసగుస మనును).

లింగ.—ఏమీ! అయితే మీరు సిజంగా వైద్యులు—

గంగ.— కాను అంటాను. నే నెంత శెప్పినాగాని యినకవారు నన్ను వొయిద్దుణ్ణి శేశినారు. నే నంత సదువు సదవటానికి యెప్పుడూ తలచుకోనే లేదు. నా సదువల్లా బాలశిక్ష బాల్రామాయణం అమరం అంతా ఆరంబంలోనే అయిపోయింది. వారికీ యెర్రి యెట్ట పెట్టిందో గాని, ఎంత శెప్పినా నా మాట లినక, నన్ను వొయిద్దుడు గమ్మని బలమంతం శేస్తే, ఆ కష్టం వోర్వ లేక "యిది లేక వొయిద్దు" డైనాను. నూ నమ్మవు గాని, కడకు నా వొయిద్దెం వూరంతా అవాదా పుట్టిపోయింది. ఎవడు సూశినా యిదే మాటగా నేను గొప్ప వొయిద్దు ణ్ణనుకుంటుండారు. యాడా ణ్ణుండో శానా శానా దూరాన్నుండి నాపెద్ద కొస్తుండారు. ఇట్టేగినా కడవరదాకా జరుగుతుంటే, ఇగ సచ్చేదాకా వొయిద్దెమే బద్కా శేస్కుంటామా అని తలస్తుండా. అన్ని పనులకన్నా యీవొయిద్దెంప నుండదే యిది శానా మేలైంది. మనం తప్పు శేశినా వొప్పు శేశినా డబ్బేమో యిచ్చేస్తారు. ఎంత పొరబాటైనా మనకుకష్టంలేదు; తోశినట్టల్లా శేస్తుండొచ్చును. కడకు మాదిగోడు శెప్పులు కుట్టండలో ఓ శిన్నా తోలువారు శెరిశేశినా వాడుడబ్బచ్చుకోవాల్సినోడే; కాని మన పనిలో శిల్లిగవ్వ కూడా నష్టం లేక, ఓర్నిగాని సంపెయ్యొచ్చును, తప్పేమో మన మీద యెప్పుడూ మోపరు. అదేమో సచ్చినోనిదే. కుల్లుకు ఈపనిలో శానా అగిత్తెమైన సంగతేమంటే, సచ్చినోరి

కంతా మంచి బారిబుద్ధీ, ఓరుపు ఉండడమే. ఎట్టంటే, ఆస
చ్చినోరు మల్లా వొచ్చి పలానా వొయిద్దుడు నన్ను సంపి
నాడు అని నేరం మోపిన ట్టాడన్నా అవుపడ్డదా?

లింగ.— ఈవిషయంలో చచ్చినవారు నిశ్చయంగా గౌరవిం
పతగినవారే.

గంగ.—అదిగో యెవరో వొస్తుండారు; నావొద్దకే గామాల.
నూ వెళ్లి నీసక్కెరబొమ్మ యింటికాఁడుండు; నేనొస్తా.

(లింగమనాయుఁడు వెళ్లిపోవును.)

[తిమ్మారెడ్డియును - పెద్దబ్బియును ప్రవేశము.]

తిమ్మా.— అయ్యా! మిమ్మల్నేనండి యెదుక్కొంటా వచ్చి
నాము, నాకొడుకూను, నేనూను మాది పోతిపాడండి.

గంగ.—ఏమి? సంగతేమి?

తిమ్మ.—పాపమండి, ఈని తల్లి నా బార్యండి. ఆ ర్నెల్లుగారో
గంశాత ఒల్లు కుదురులేక పడుకుండాదండి.

గంగ.— (పైకమునకై చేయి చాచి) దానికి నన్నేం శేయ
మంటారు.

తిమ్మ.—మరేం లేదండి, ఆమెకేదన్నా రొవ్వొంత మందో
మాకో దయశేయమంటామండి.

గంగ.— ఆమెకేమో, ముందు అది సూడాల్నే.

తిమ్మ.— మరండీ - ఆఁ - అ దేందోనండి - అది అది ఆఁ - మ
లోదరమంటండి.

గంగ.—మలోదరమా?

తిమ్మ.— ఔనండి. అంటేనండి, ఆయిడ ఒల్లంతా యిట్టా (చే
తులతో చూపుచు) బరాయించుకుండాదండి. కడుపులోనం
టా ఏంటేంటో శానాశానా రోగాలు శేరుండాదంటండి.
మరి - గుండెకాయో - అది మరి - పొట్టో - ఆ ఆఁ అద్దది
పేవులు, గుల్మమంట, అదేం మాటో, మీకు తెలస్తది
వొయిద్దులకు.

గంగ.— ఆఁ - ఆఁ.

తిమ్మ.— అందుల్లోనంటా నెత్తురుకు బదులు నీళ్లు ఊట పెడు
తుండదంట. మరి - దిన మిడిశి దినం - అంటే, యీ యా
లైతే రేపు లే యెల్లుండి - అట్టా ఆయిడెకు జొర మొస్తం
దండి. ఒల్లంతా నెప్పులు. తలంతా తిప్పులు. కాల్లకాడ
పిక్కల్లో నరాలు యీడ స్తదంటండి.

గంగ.— ఉఁ - ఉఁ—

తిమ్మ.— గొంతులో గుర్రు గుర్రు మంటా గళ్ల యినబడతదం
డి. దగ్గితే బైటికి రాదు గాని - అప్పుడు గుడ్లు తేలేశి
కాలూ శేతులూ యీడ స్తందండి. ఆ దగ్గినప్పుడల్లా ఊపి
రెల్తుం దేమో ననిబయమేస్తందండీ.

గంగ.— మరి వొయిద్దెం యేమన్నా శేయించినావా?

తిమ్మ.— మావూళ్లో ఓ వొయిద్దు డుంటాడు; పెద్దా పెద్ద
మాత్తర్లిచ్చేవోడు. బలే డబ్బు లాగేవోడండి. ఇప్పటి దా
కా మేము పదిరూపాయల దాకా యిచ్చుకున్నామండి. ఆ
యిన వొయిద్దెం శేశిపూటకు నిమ్మకాయంత మాత్తర్లిచ్చినా
డండి. అంతేకాక, యెర్రి పుచ్చకాయ, గన్నేరెల్లు, గచ్చా

ఖు, శిత్రమూలం. ఇంకా యేం శేంటో నూరి ఖండకసాయం పెట్టించి అద్దశేరద్ద శేరు తాంగిచేవోడండి ఘూటకు.

గంగ.— ఆ - హాఁ - ఇప్పు డెట్టుండారు?

తిమ్మా.—ఇయన్నీ శేరండీ - కడుపు మరింత బరాయించుకుండాది. ఎంతా మందుతిన్నా, ఏట్లో యింగవ కలిపినట్టే. మరిఇప్పుడంటానండి. ఒంట్లో వోయివుండాదంట. ఓటిగాదు రెండుగాదు అయిదువోయివు లన్నీ యెత్తేనేగాని ఆయిడకు గాని మాగ్గాని సుకంలేదంట. మరంటా, కొత్తగా శేశిన మం దంటండి, దాని పేరేమో సలవామిద మంట. అది ఆమెకు వాడాలనంట, గానిండి అది నాకేమో బయమేస్తదండి. అది మాత్తరం తాగితే పల్లికిలించి పెద్దోల్లకాడి కెల్లడం నిజమాత దేమో.

గంగ.—శ్, వేగిరం కాని.

తిమ్మా.—మరండి అంద రంటుండారు, ఇట్టాటి కొత్త మందులెట్టుండాయో కనుక్కోవాల్నని రోగుల కిచ్చి సంపేస్తారంట వోయిద్దులు. ఇంకా యెక్కువమందిని సంపితేనేగాని గొప్ప వోయిద్దుడు కాడంట. అందుశాత యీ లైనప్పుశల్లా యిట్టాటి మందులిచ్చిసంపేస్తుంటా రంటండి మావొంటి బీదవోల్లను.

గంగ.—శ్ - శ్ - యేగిరం-ముగించు. ఎంతశేపు. ఇప్పుడు కావాల్సిందేమి? అది శెప్పు ముందు.

తిమ్మా.—మారి కావాల్సిందండి, ఇప్పుడు మీరు మమ్మేం శేయమంటారో అడగతామండి.

గంగ.—నూ శెప్పే దేమో రొవ్వంతకూడా నాకు తెల్లేదు.

పెద్ద.—ఖరండి, మా యమ్మకు వోల్లు కుదురు లేదండి, ఆర్నెల్లుగా. ఇయిగోనండి రొండు రూపాయలు తెచ్చుకున్నామండి మీగ్గాను. ఏదన్నా మం దియ్యాల్నండి. (అని రూపాయలు యిచ్చును.)

గంగ.—ఆఁ - ఇప్పుడు నాకు తెలస్తుండది. నూ సక్కంగా శెప్పేవోడు; ఎట్ట శెప్పాల్నో అట్ట శెప్పేశినావు. ఏఁ- నూ అనేదేం - నీతల్లికి నీరుయాది; ఒల్లంతా వాచుండాది; జొరమొస్తుండాది; కాళ్లలో నెప్పు లుండాయి. అప్పు డప్పుడు వోయి పీడ్పులు వొస్తుండాయి అనిగదా?

పెద్ద.—ఔనండి, అంతే, అంతే. అల్లద్గో - అదే - అదేనండి.

గంగ.—నీవు శెప్పేది యెంటనే తెలస్తది. నీ నాయన శెప్పటం యేందో ఆయనే యెరగడు. ఆఁ - మ రిప్పుడుమీకు మం దిమ్మంటారుగదా నన్ను—

పెద్ద.—ఔనండి, ఔ, ఔ.

గంగ.—అంటే ఆమె రోగం కుదిరేందుకు మందు.

పెద్ద.—ఆఁ - ఆఁ - ఔ, అల్లదేనండి - అదే, అదే.

గంగ.—ఇగో! దీన్ని తీస్కో. ఇదుండాదే, యిది రాగిరొట్టె తునక; దీన్ని ఆమెశా త్తనిపించు.

పెద్ద.—రోగిరొట్టె తునకాండి!

గంగ.—ఔను. ఇందుల్లో శానాశానా మందు దినుసులు శేరుండాయ్. మరి బంగారం, యెండి, పొగడం, ముత్తాలు— ఇంగా యేంటేంటో శానాశానా ఉండాయ్.

పెద్ద—హె - హె - హె - హే - దండలండి. దండాలు. శానాశానా దండాలండి. ఎల్లి యిప్పుడే ఆమెశా త్తినిపిస్తాము౦డి.

తిమ్మా.—ఔనండి, దండాలండి.

గంగ.—వెళ్లండి.

(ఇద్దరును వెళ్లిపోవుదురు.)

గంగ.—(వారు కొంచెము దూరము పోగానే మరల పిలిచి) ఒక్కవేళ ఆమె గినా పల్లికిలించిందా మేళతాళాల్తో యెత్తకపొండి.

ఇద్దరు.—అట్టేనండి. (వెళ్లుదురు.)

గంగ.—(వారు వెళ్లగనే నవ్వుచు వెళ్లిపోవును.)

మూఁడవయంకము - రెండవరంగము.

గురప్పనాయుని యింటివెనుక నుండు తోట.

[ఒకవైపు జానకియు, నింకొకవైపు గంగన్నయును ప్రవేశము.]

గంగ.—ఇగో వస్తుండాది. మంచి లంచడీ, దాయి. ఆ - హా-హా-దాయమ్మ - రాయమ్మ - బాయమ్మ - రా - రా - రా-రా - హి - హి - హి - నిన్ను సూస్తే నా కెంతో ఆనందం గుండది. నీరూపు, (ఇట్టటు క్రీగంటితో జూచుచు) నీ యీపు, నీ మూపు, నీయూపు, నీ సూపు, నీ మేపు, మరి నీదాపు అంతా యెట్టుండాదంటే కరక్కాయ, ఆమిదాలు, నేర్వాళంగా ఉండది. నామనుచులో దుక్కం అంతా పారి నీరై పోతుండాది.

జానకి.—ఔరా బాగ్గెమా, వాయిద్దులూ! ఇట్టాంతా నాతో మాట్టాడితే పెయోజనం లేదు. అ దేందో నీ బాస నాకు ఒక్కమాటకూడా తెలవటం లేదు.

గంగ.—అయితే రోగం తెచ్చుకో, ఆఁ - అంతే. ని న్నేడు కొంటా నాపైన మనులుకొని రోగం తెచ్చుకో. నీరోగం కుదిర్చి నేను బెమ్మానందం గొంటా.

జాన.—నే నేం పనికత్తెనండి. నా కేం రోగమొద్దు గీగమొద్దండి.

గంగ.—దాయీ! నిన్ను సూస్తే నాకు శానా జాలి గుండది. పాపం, నీకు యిట్టాంటి సంకరమోట్టు, శింతమొద్దు, మొగుడు గుండాడే అని.

జాన.—నే నేం శెయ్యాగల్నండీ, అది నా పాపం. రోట్లో తలెట్టి రోకటి పోటుకు జడిసొచ్చునాండి?

గంగ.—ఏమిో? ఇంతటి మోటుగాడా! ఎప్పుడు సూశినా—నిన్ను కాయిలి కాస్తా నీతో ఓర్నీ మాట్లాణ్ణీకుండా—

జాన.—రామ రామ! మీ రింకా యెక్కువ సూల్లేదండి. ఇయంతా అన్నాయం శేశేంత సాబావంకూడా ఓ మాశ పుట్టక పుట్టినోడికున్నా?

గంగ.—ఆహాఁ, దాదీ! నా బంగారుదానీ! నీకో మాట శెపుతా యిను. ఇద్గో! ఈ డో దుండాదు; దాపున్నే. ఆడు నీ శెంప, నీ పెదిమి, కడకు నీ పెదిమికోనుండాదే అదిగాని ముద్దేసోకటానికి బలే సంతోషం, ఆనందం కొంటాడు. ఆహాహా! నీవొంటి అందగత్తె, సొగసుకత్తె, వాలపుకత్తె, మిటారి, కటారి, యిట్టాటివాని శేతుల్లో పడితియే. గాశారం గాశారం. సుద్ద మురుగం, దున్నపోతు, పంది, గంగెద్దు, శింతమొద్దు, తెలియిలేని వోడు, ఎర్రోడు, ఏఁ - మన్నించాలె, దాయీ! మన్నించాలె ఇట్టాంతా నీ యింటాయిన్ని శెప్పినందుకు.

జాన.—ఉఁ - ఉఁ - ఇయన్నీ ఆయన కుండాల్పిందే నే నెరుగుదు. ఇంతేం. ఇంకా యెక్కువకూడా.

గంగ.—దాయీ! ఇయన్నీ వాని క్కావాల్పిందే అడ్డంలేదు. మరీ ఇట్టంత్తా అనుమానం పడేందుకు వా న్నెత్తిమీద ఓ గూటాం, నారాయణమేకు కొట్టాల్పిందే సువ్వు.

జాన—ఔ; నిజమేనండి. అట్టేశేస్తు గానిండి, ఆయనమీద మాత్తరం నాకు మణుసార, మోగ ముండది. లేకుంటే బలేబలేయింత పను లన్నీ శేయగల్దును.

గంగ.— మంచిది! మ రిం కెవరి నన్నా సూసుకొని వాని మీద కశితీర్చుకుంటే బాగున్ణే. ఆ బరికాలి నాయాలికి అంతా బాగాకావాల్పిందే. (నిట్టూర్పు) దాయీ! హాయిగా నేనేగినా అదుష్టం గల్లోడుగుండి—నాశిన్నారీ, పొన్నారీ, నాశిలకా, గిలకా, ఆ—ఆ—ఆ— కోరుకొనే—(ఇంతలో యిరువురును దూరమున నున్న లచ్చన్నను చూచి తలా ఒక మూర్గమున పారిపోదురు. లచ్చన్న ప్రవేశించి వారు తన్ను మోసముచేసి పారిపోయిరి గదా యని వారి దారి చూచుచుండఁగా, గురప్పనాయుఁడు ప్రవేశించును.)

గుర— లచ్చన్నా! వైద్యు లేమన్నా వచ్చియుండిరా, చూచితివా?

లచ్చ.—వొచ్చారు; సూశాను. (తనలో) ఆ దయ్యాన్నీ సూశాను. మరి నా బార్యను సూశాను.

గుర.— ఎక్కడ నున్నారు?

లచ్చ.— ఎరగనండి (తనలో) ఏట్లో.

గుర.— వెళ్లి. అమ్మాయి యేమి చేస్తున్నదో చూచి రా.

(లచ్చన్న పోవును.)

[గంగన్నయును - లింగమనాయుఁడును ప్రవేశము.]

గుర.— ఆహాఁ- రండి రండి. మిమ్మునే విచారించుచుంటిని.

గంగ.— తోటలో తాఁటిశెట్ల కింద దాగం, పుచ్చుకొని యేదుగ్గా వుంటినండి—ఏఁ అమ్మాయి కెట్టుండదీ.

గుర.— మీరు మందిచ్చిన వెనుక కొంచెం ఎక్కువగానే ఉన్నది.

గంగ.— ఆఁ—అది మంచిదే, మందు పనిచేస్తుండా దనేందుకు గురుతు.

గుర.—ఔను. మందు పనిచేయుచుండఁగా మొదలే గొంతడచుకొనిపోయిన ?

గంగ.— మీ కాశింతే వొద్దు. దాన్ని సక్క బెట్టేందుకు నా వొద్ద మందు లుండాయి. ఆమె కుట్టూపిరితో వుండేప్పుడే గాని ఆమందు వాడగూడ దని వుండాను.

గుర.— వీ రెవరండీ?

గంగ.—(అభినయములతో) వీరు—

గుర.—ఏఁ—

గంగ.—వీ రెవ రంటే—

గుర.—ఏఁ—

గంగ.—మన అమ్మాయికి కాబట్టివారు - నా వొద్ద వొయిద్దెం నేర్చుకుంటుండారు.

[జానకియును - లక్కమ్మయును ప్రవేశము.]

జాన.—అయ్యా ? యిదిగో. అమ్మాయి - కొంచెం కాళ్ళార నడవ గోరుతుందండి.

గంగ.—ఆఁ - అది అనుకూలం శేయగల్దు. అయ్యా! ఇటరా ముందు. ఈమె శెయ్ సూడు. ఆమెనక రోగం యిన యమై యెట్టెట్టుశెయ్యాల్నో యోశింతాం. —(వారు

వెళ్లుదురు. గంగన్న, గురప్పనాయుని మరియొక ప్రక్కకు తీసికొనివెళ్లి, లింగమనాయుఁడు లక్కమ్మతో మాటలాడుట అతని కనులపడనీయక, చూచినప్పుడెల్ల అడ్డముగా నిలుచుకొనుచుండును.)

గంగ.—ఏమండీ వొయిద్దులలో ఒక్క యివాదమండి. అది బలేసూక్షం. ఏమంటే. ఆడోళ్లకు రోగం కుదిర్నేది సులబమా, మొగోళ్లకు రోగంకుదిర్నేది సులబమా, అని.- మా రీ - ఇది మీరు గమనించ వాల్సిన సంగతండి - ఏఁ కొందరు "కాదు" అంటారు. కొందరు "ఔను" అంటారు. మరి నే నే మంటా నంటే "ఔను" "కాదు" అని రెండూ అంటాను. ఎట్టాంటే—ఆడవాళ్లుండా రే స్త్రీలు - వారి ఒంట్లో అంటే దేగంలో వుండే సొబావ తత్వంలోని శెడ్డనీరు, అంటే కసురునీరు అంటే ఒకటితో ఒకటి శేరి పొంది గ్గాని కసురునీరు అంటే యిసపునీరు పంచాంగాల్లో జ్ఞానేందిరాన్ని అణిచేశేందుశాత వారి అబిప్రాయం బేదకమైపోయి చంద్రమండలంయొక్క ఐమూల తిరుగుళ్లను అనుసరించి ఉండది.

[లక్కమ్మయు, లింగమనాయుఁడును దూరమున మాటలాడుచు ప్రవేశము.]

గంగ.—అంతేకాక సూర్యుడు తనకిరణాలను యీబూమియొక్క పల్లపువాటున పడేట్టు శాయడంశాతను.

లక్క.— లేదు నామనస్సు నెప్పుడూ మార్చలేను.

గుర.— వినండి-వినండి- అమ్మాయి మాట్లాడుతున్నది. ఆహాహా! ఏమా మందు ప్రభావము. ఏమి ఘనవైద్యులు. ఆహా

హా అయ్యా! వైద్యులుగారూ— ఈ యద్భుతమైన చికిత్సకు నేను తమ కెంతో ఋణపడి యున్నానండి; ఆఋణం నే నెట్లు తీర్చఁగలనో?

గంగ.— (మహాగర్వముతో నడచుచు) ఈయాది నాకు బలే కష్టం కలిగించిందండి. అ బ్బ బ్బ బ్బ బ్బ.

లక్క.— (తండ్రిని సమీపించి) ఔను నాయనా. మరల నేను మాటలాడగలిగితిని. నాకు వాక్ఛక్తి రావడం లింగమనాయునితప్ప మరెవ్వరినీ పెండ్లాడ చాల నని చెప్పేందుకే. కనుక నన్ను మీరు - ఆ - ఆదెప్పనాయుని కిస్తా ననుట కానిపని.

గుర.—అయితే...

లక్క.—నాతీర్మానమును యేదీ యిఁక తిప్ప జాలదు.

గుర.—ఏమీ ?

లక్క.—మీ రేమన్నా గాని ఉపయోగం లేదు.

గుర.—మరి...

లక్క.—మీ మాటలలో యెంతమాత్రము ఉపయోగ ముండదు.

గుర.—నేను...

లక్క.—ఆవిషయమై నిశ్చయము చేసుకొంటిని.

గుర.—అయినప్పటికిని...

లక్క.—ఏ పితృాజ్ఞయు నా మనస్సునకు విరోధంగా పెండ్లి చేసుకొన బలాత్కరింప జాలదు.

గుర.—నేను...

లక్క.—వల్ల నైనంత ప్రయత్నింప వచ్చును.

గుర.—అదిః..

లక్క.—అటువంటి దౌర్జన్యమునకు నామనస్సు లోబడదు.

గుర.—ఇదిగో...

లక్క.—నాకు యిష్టం లేనివాని పెండ్లాడేందుకన్న ఎక్కడికైనా బైరాగులతో చేరిపోదును.

గుర.—ఉం - అయితే...

లక్క.—(ఉచ్చస్వరముతో) కాదు—ఏవిధమునను కాదు— ఉపయోగంలేదు - ఎందుకు ఆయాస పెట్టుకుంటారు - అటువంటి పని కేమీ నే నొప్పుకోను - నామనస్సులో తీర్మానం చేసుకున్నాను.

గుర.—ఏమి యీప్రేలుటలు, వాగుటలు. ఇందుల కెవ్వరు నెదురు నిల్వలేరు. ఊఁ, అయ్యా! వైద్యులుగారూ, ఈమెను మరల మూఁగగాఁ జేయ లేరా - మిమ్ము వేడుకొనెదను.

గంగ.—అది అసాధ్యం. ఊఁ హూఁ. అయ్యేపని గాదు - మరి మీగ్గావాలిస్తే, నేను శేయగల్లా దంతా మిమ్ము శెవిటివాణ్ణిగా శేయడమే.

గుర.—అనేకవేల దండములు. అట్లైన నిక...

లక్క.—లేదు. కాదు. మీ రేమి చెప్పినా అవేవీ ఉపయోగములుగావు.

గుర.—నీవు ఈదినమే ఆ యాదెప్పనాయుని పెండ్లాడి తీరవలెను.

లక్ష్మ.—అంతకన్నా నేను యముణ్ణే పెండ్లాడెదను.

గంగ.—ఉండండి, ఉండండి. నన్నొక్క మాట శెప్పనీండి. ఈరోగమేమో ఈమెను సక్కంగా పట్టుకున్నాది. అందుకు సరైనమందు నే నెరుగుదు; నావొద్దుండాది.

గుర.—అయితే ఈ మూర్ఖపు మనోవ్యాధినికూడా మీరు కుదుర్పఁ గలరా? ఆఁహాఁ, అది నిజముగా సాధ్యమేనా?

గంగ.—ఔను. దాన్ని నేను సరిపరిశేస్తా నుండండి. నావొద్ద అన్నిటికీ మందు లుండాయి. ఏఁ — దీనికి నా శిన్నవోయిద్దుడే తగినవోడు. అయ్యా! యిట్రా. (లింగమనాయుని పిలుచును). ఒక్కమాట. ఈయిడ కేమో లింగమనాయుడిమీద మోగం అదనం గుండది, యీన కెంత మాత్తరం సరిపడ్డు. మరి యింక కాలంలేదు. కను రేమో శానా శెడ్డది గుండది. ఆలిశ్యం శేస్తే కష్ట మౌతది. గనక యేమాత్తరం ఆలిశ్యం లేక యెంటనే యిందుకు తగిన మందు ఆలోచించాలె — నావరకు నా కేమో ఓటి తోస్తుండాది. యేమంటే, ఒక పూట కడుపార చేయించాల్సింది ముందుపని, ఆ యెనక రెండుతులాల యెత్తు పెండిలి మాత్తరకట్టు యియ్యి. ఇయంతా ఆయిడె వొద్దని మూర్కం శేశినా, నూవు మంచి గెట్టివాడు గనుక ఆయిణ్ణొట్టన్నా ఒప్పుకోనేట్టు శెయ్యి. నీకు యే అనుపానంలో యిస్తే బాగుంటుం దని తోస్తదో ఆ యనుపానంలో మింగించు. తిన్నగా తోటలో తిప్పిస్తూ సూడు. ఇసబుద్ది వొద్దన్నా, నోటికి కమ్మ గుంటదని కాల్లబుద్దిలో మాత్తర

లియ్యి. యెల్లు. యేమైన సరే; ఆలిశ్యంకూడదు. యెంటనే కావాలె, ఆ మందే యియ్యాలె.

[లక్ష్మమ్మయును - లింగమనాయుఁడును వెళ్లుదురు.]

గుర.—అయ్యా మీరిప్పుడు చెప్పిన ఆ మూలిక లేవండీ. ఇంతకుముం దెన్నడూ అట్టిపేళ్లు విన్నట్టే జ్ఞాపకము లేదు.

గంగ.—అవన్నీ, ఇట్టాంటి రోగాలకు కట్టకడపటమాత్రమే వాడాల్సింది.

గుర.—ఇట్టి పొగరుపోతుతనము నెందైన చూచితిరా?

గంగ.—ఆడపిల్లలు యెప్పుడుగాని కొన్ని యేళ్లలో ఇట్టా కొంచెం మూర్కం గుండేది కద్దు.

గుర.—ఆమెకు ఆ లింగమనాయునిమీద యెంత పిచ్చి మోహమున్నదో చూడండి.

గంగ.—శిన్నవోరి వొంట్లో నెత్తురు వారి నట్టా శేయిస్తది.

గుర.—ఇంత యెక్కువ మోహ మున్న దని నేను కనిపెట్టిన వెంటనే ఆమెను కదల మెదల నీయక లోపలనే యుంచి తలుపు తాళం వేయించినాను.

గంగ.—బలే మంచి ఉపాయం సేస్తిరి.

గుర.—మరి వా రిద్దరికిని యేమాత్రపు ఉత్తరములు జరగకుండా ఆపివేసినాను.

గంగ.—మంచిపని; బాగుండది.

గుర.—ఒకరి నొకరు చూడఁగల్గియుండిన నేదైన దుర్మార్గము చేసియే యుందురు.

గంగ.—అడ్డంలేక.

గుర.—అది వాని వెంబడి లేచి పాఱిపోగల్గినదే అనుకొనెదను.

గంగ.—పోకిరి, దొంగ.

గుర.—కాని, అవన్నియు వృథా ప్రయత్నములే.

గంగ.—ఔను.

గుర.—ఆమెను వానికంటఁ బడనీయక జాగ్రతగా నుండెదను.

గంగ.—వాని యెర్రాటలకు మీ రేం యెర్రోల్లు గారు. వానికన్న యెక్కువ యుక్తి మీ రెరుగుదురు.

[లచ్చన్న అవసరముగా ప్రవేశించి]

లచ్చ.—అయ్యా! అయ్యా! ఒక్క యినేసమండి, మన అమ్మాయి-లక్కమ్మండి, ఆ లింగమనాయునితో లేచి పారిపోయిందండి. ఆయనే ఆ శిన్న వొయిద్దుడు. ఈనేనండి యీపని శేయించింది.

గుర.—యేమీ! నన్నే మోసం చేసినారా? వెళ్లి పోలీసువారిని తెండి. పొండి; పొండి. వాడు పాఱిపోకుండా మనవారిని వెంటఁబడమనండి. ఓరి మోసగాఁడా! నీకు తగినపని చేయించెద; ఉండు. వీనిని కదలనీయకండి.

(వెళ్లిపోవును.)

లచ్చ.—అయ్యా! మహావొయిద్దులు! నేశెప్తాసూడు. ఇద్గో నూ యీపని శేశినందుకు గాలాల మిట్టలో ఉయ్యాలూగ పోతావు. ఊఁ-ఒక్కడు గెత్తి పెడితివా, బద్దరం.

మూఁడవయంకము - మూఁడవరంగము.

గురప్పనాయునితోట.

[ఒకప్రక్క గంగన్నయు లచ్చన్న యునుందురు. మఱియొకప్రక్క మల్లక్క ప్రవేశించును.]

మల్ల.—ఓరి బగమంతుడా! ఈసోటు కనుక్కోటాన్కి యెంతా కష్టమైంది. మా తాత లెల్లొచ్చారు— (లచ్చన్నను చూచి) ఆ! ఉండారా. అయ్యా! నేను మీకు శిపారసు శేశినా వొయిద్దుడు యాడుండాడు.

లచ్చ.—ఇగో, ఉండాడు. గాలాలమిట్టలో ఉయ్యాలూగేందుకు శిద్దంగుండాడు. అంటే ఈణ్ణి వురితీయబోతారు.

మల్ల.—ఏమీ నా మొగుణ్ణి ఉరితీస్తారా? అయ్యయ్యో. ఆఁ ఎందుకయ్యా, ఆయన్ను వురితీయటం.

లచ్చ.—మా నాయుడిగారి కొమార్తెను లేవదీసుకో పొయ్యేందుకు యీడుతోడుపడ్డాడు.

మల్ల.—అయ్యయ్యో! మామా, మామా! నిన్ను గల్లుకేస్తారా? ఆఁ! నిజమేనా!

గంగ.—(నిట్టూర్పుతో) హుఁ.

మల్ల.—ఇంద శెదట నిన్ను సంపేస్తారా?

గంగ.—నేనేం శేయగల్దు.

మల్లు.—నూవు కట్టెల్నరకతానే వుంటే నేనూ సుకంగానే ఉందుగా.

గంగ.—ఎల్లిపో. నా మణుసు కలతశేస్తావు. పోయెల్లి!

మల్లు.— లేదు లేదు. నే నెల్లను. నిన్నురితీయటం సూశి యేడుకపడి మఱిపోతా.

గంగ.—ఏమీ !

[గురప్పనాయుఁడు ప్రవేశించును.]

గుర.— పోలీసువారు వచ్చుచున్నారు. వారు నిన్ను భద్రముగా ఖైదులో నుంతురు. అచ్చట పాఱిపోయిన వారు నీకు జవాబుచెప్పఁగలరు.

గంగ.— దేవుడా! దేవుడా! అయ్యా అయ్యా, అందుకు బదులు కఱ్ఱలతో నన్ను బాదులుబాదండి, పడతా.

గుర.—ఊఁ హుఁ. కూడదు. న్యాయమెట్లో అట్లు కావలెను. నాకంటె కదోకనఁబడుచున్న దే అదియేమి ?

[లింగమనాయుఁడు, లక్కమ్మ, జానకి ప్రవేశించును.]

లింగ.—అయ్యా. ఇదిగో నేను లింగమనాయుడను; లక్కమ్మను మీయధీనముచేయుటకు వచ్చితిని. మేముపాఱిపోయి పెండ్లాడ నెంచితిమి కాని అంతకన్న గౌరవనీయమైనయుద్దేశము జనించినది. మీకుమార్తెను మీయొద్దనుండి లేవదీసికొనిపోవు ప్రయత్నము నేను చేయను. కాని మీచేతు

లార గ్రహించెదను. ఇప్పుడే ఇంతకుమునుపు నాకు కొన్ని జాబులందినవి; అందు నాపినతండ్రి కాలముచేసినట్లును, ఆయన యాస్తికంతటికిని నేను వారసుడనై నట్లును, తెలియవచ్చుచున్నది. (జాబులు చూపును.)

గుర.—మంచిది. నీగుణములు మెచ్చుకొనవలసినవి. లోకమున లేనంతటి మహదానందముతో నాకుమార్తెను నీ కిచ్చెదను.

గంగ.—వోయిద్దుడు కొంచెంలోనే తప్పించుకొన్నాడు.

మల్లు.— సరి, నూవు ఉరినుండి తప్పించుకున్నావు. కనక నిన్ను నేను వోయిద్దుణ్ణి శేశినందుకు ఇల్లిద్దో నన్ను పొగడుతుండ లె. తెల్సునా. నీకాపరువు తెచ్చింది వోరనుకున్నావు నేను గామాల.

గంగ.—ఔ నౌను. నాకు దెబ్బలు బాదులు తెప్పించింది కూడా నువ్వేగదా.

లింగ.—కుల్లుకు ఫలితమేమో లాభకరమే ఐనది

[అని గంగన్న చేతి కొకవరహాలసంచి నిచ్చును.]

గంగ.—(ఆనందముతో) అట్టేనండి – ఇదిగో నేవ్. నన్నింత పెద్దశేశినందుక్కు నిన్ను మన్నిస్తా. మఱి యికమీద యింత పరువుపెత్తిష్టలు గల్లా నావొద్ద బలేగౌరవంగా నడుచుకోవాల తెలస్తదా. దానికి నేర్చుకో. అంతేగాదు. ఇంకోటికూడాకద్దు. ఏమంటే వోయిద్దునికోప మున్నాదే అది అందఱి కోపమొంటిదిగాదు. బలేయెక్క వైందితెల్సునా ?

గుర.—ఇఁక నందఱును నేఁటిసాయంకాలము పెండ్లిజరుగుటకు తగిన యత్నములు చేయుదము రండి.

అందఱు.—అట్లే చేయుదము.

శ్రీ శ్రీ శ్రీ.

మంగళమ్.

Saraswata Niketanam, Acc. No. Vetapalem

ఆంధ్రగ్రంథములు.

వచనములు.

		ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీ శతఘంటము వేంకటరంగశాస్త్రికృతము	...	6	8
డిటో 3 వాల్యములు	...	7	0
శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	...	3	8
ద్వాదశోపనిషత్తులు, సంస్కృతమునకు సరియైన తెలుఁగువచనము		3	0
యజుర్వేదకథాసంగ్రహము	...	0	8
భోజునికథలు	...	0	8
విక్రమార్కునికథలు	...	0	8
రేచుక్కపగటిచుక్కకథలు	...	0	3
మర్యాదరామన్నకథలు	...	0	2
పరిహాసవినోదకథలు	...	0	12
శ్రీవివేకానందవిజయము	...	1	12
భారతరమణీమణులు, ప్రథమభాగము	...	0	12
రెండవభాగము	...	0	8
నవనాథభక్తులచరిత్ర, శ్రీ బచ్చు రామన్నగారు	...	2	0
నీతిచంద్రిక, శ్రీ చిన్నయసూరిగారిది	...	0	6
పంచతంత్రము, సులభశైలి	...	0	6
హితోపదేశము ,,	...	0	12

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి. ఈ.

		ప్రతి 1-కి రూ.	అ.
శ్రీమహాభక్తవిజయము, చిత్రపటములతో	...	4	0
సంగ్రహరామాయణము, శ్రీ శేషాద్రిశర్మగారిది	...	0	10
సంగ్రహభారతము ,,	...	1	0
సంగ్రహభాగవతము ,,	...	1	0
తెనాలి రామలింగనికథలు	...	0	4
సంస్కృతనాటకకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము	...	1	4
దశకుమారచరిత్రము, ఎనమచింతల సంజీవరాయశాస్త్రిది	...	1	8
మదనకామరాజుకథలు, చక్కనికూర్పు	...	0	14
భోజకాళిదాసకథలు	...	0	12
దక్కనుపూర్వకథలు, శ్రీ సీతారామశాస్త్రికృతము	...	1	8
దేశింగురాజుకథ, జంగంకథ, శుద్ధప్రతి	...	0	6
ఈసబునీతికథలు, క్రొత్తకూర్పు 1-వ భాగము	...	0	6
డిటో 2-వ భాగము	...	0	8
అరేబియన్ నైట్సుకథలు	...	1	4
షేక్స్పియర్ నాటకకథలు	...	1	8
నలుగురు మంత్రులకథలు	...	0	4
అయిదుగురు దొంగలకథలు	...	0	6
ప్రాచీనదేశచరిత్రలు	...	1	12
పతివ్రతలచరిత్రలు	...	1	8
వీరాంగనలు	...	0	12
బేతాళునికథలు	...	0	8
పరమానందశిష్యులకథలు	...	0	3
వైద్యులకథలు	...	0	4
కథారత్నావళి	...	1	4
చార్ దర్వేషుకథలు	...	0	8
శుకసప్తతికథలు	...	0	6

2619

2619

2619

2619

2619

END OF
TITLE